Visakha Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్




RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 234 విశాఖపట్నం, 02 జూలై 2024 మంగళవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## పోలీస్ శాఖలో అవినీతి సహించం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ నగర పోలీసు కమిషనర్ కార్యాలయం నందు విశాఖ నగర పోలీసు కమిషనర్ గా డా.శంఖబ్రాత బాగ్చి, సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భముగా నిర్వహించిన పత్రికా సమావేశం నందు నూతన పోలీసు కమిషనర్ మాట్లాడుతూ ప్రముఖ వైద్యుడు - డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్ జన్మదినాన్ని స్మరించుకుంటూ మన భారతదేశం జరుపుకుంటున్న జాతీయ వైద్యుల దినోత్సవం రోజు బాధ్యతలు తీసుకోవడం ఒక వైద్యుడు గా చాలా సంతోషముగా ఉందనీ, విశాఖ నగరముతో నాకు చాలా ఏళ్ళ నుండి మంచి అనుబంధం ఉందని, పెళ్ళైన కొత్తలో మా సతీమణితో కలిసి మొట్టమొదటి విహార యాత్రకు హిల్ స్టేషన్లు మరియు సముద్ర తీరం గల విశాఖ నగరానికి రావడం జరిగినది అనీ, తరువాత విధుల రీత్యా పలు మార్లు విశాఖ నగరం రావడం జరిగినదనీ తెలిపారు. విశాఖ నగర పోలీసులు కమీషనర్ గా పని చేయడం ఎంతో గర్వముగా ఉందనీ, ఇక్కడ విధులు నిర్వహించే అవకాశం ఇచ్చినందుకు ముఖ్యమంత్రికి నా ధన్యవాదాలు తెలుపు కుంటున్నాను అని తెలిపారు.

విశాఖ మహా నగరంలో ఉన్న సమస్యల పై నాకు అవగాహన ఉందనీ, డ్రగ్స్ అండ్ నార్కోటిక్స్ అందులో ప్రథమ సమస్యనీ , వాటిని రూపుమాపుట నా మొదటి ప్రాధాన్యతనీ, నగరంలో ఉన్న ఇతర సమస్యలు ఎక్కడెక్కడ ఉన్నయో తనకు అవగాహన ఉందనీ, అన్ని చోట్ల, అన్ని ఫీల్డ్ లలో అన్ని సెక్టార్లలో పరిస్థితులను మెరుగుపరచడానికి ప్రయత్నిస్తానని తెలిపారు, నా చర్యల ద్వారా నా పనితీరు మీకు తెలుస్తుందని, ఈ

(మిగతా 2లో)

## ఏమిచ్చి మీ రుణం తీర్చుకోగలను?

### ఆఖరి శ్వాస వరకు ప్రజల కోసమే పనిచేస్తా



పిఠాపురం: ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ పిఠాపురంలో పర్యటించారు. గొల్లప్రోలులో జనసేన వీరమహిళలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "ఇప్పుడు నేను కేవలం ఎమ్మెల్యేను మాత్రమే కాదు.. ఎన్డీయేకు అండగా నిలబడ్డ వ్యక్తిని. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో కఠినంగా ఉంటాం. పొట్టి శ్రీరాములు బలిదానం వల్లే మనకు ప్రత్యేక రాష్ట్రం ఏర్పడింది. డొక్కా సీతమ్మ సేవల్ని మనమంతా నిత్యం స్మరించుకోవాలి. ఆమె పేరుతో కూడా క్యాంటీన్లు ఏర్పాటు చేయాలి. సమాజానికి ఏదైనా ఇవ్వాలనే ఆలోచనతోనే నేను రాజకీయాల్లోకి వచ్చా. ఆఖరి శ్వాస వరకు ప్రజల కోసమే పనిచేస్తా. పిఠాపురం అభివృద్ధికి ఏం చేయగలనా అని నిత్యం ఆలోచిస్తున్నా. పిఠాపురాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేస్తా. పిఠాపురానికి అంతర్జాతీయ గుర్తింపు వచ్చాకే నన్ను ఊరేగించండి" అన్నారు.

"కేంద్ర పథకం

(మిగతా 2లో)

## గ్యాస్ వినియోగదారులకు శుభవార్త.. తగ్గిన సిలిండర్ ధర



వాణిజ్య గ్యాస్ సిలిండర్ల ధరలు వరుసగా నాలుగో నెలలో తగ్గుముఖం పట్టాయి. నాలుగు మెట్రో నగరాల్లో కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర రూ.150 తగ్గింది. మరోవైపు దేశీయ గ్యాస్ సిలిండర్ల ధరలు మార్చి 9 నుంచి నిలకడగా కొనసాగుతున్నాయి. గత 10 నెలల్లో ప్రభుత్వం గృహ గ్యాస్ సిలిండర్ ధరను రూ.300 తగ్గించింది. ఇలాంటి పరిస్థితుల్లో రానున్న రోజుల్లో డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ ధరలో ఎలాంటి మార్పు ఉండదని అంచనా. మరోవైపు, రాబోయే నెలల్లో వాణిజ్య గ్యాస్ సిలిండర్ల ధర మరింత తగ్గే అవకాశం ఉంది. గృహ, వాణిజ్య గ్యాస్ సిలిండర్ల ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం.

అయితే జూలై 1న వ్యాపారులు, వాణిజ్య సంస్థలకు చమురు కంపెనీలు ఊరటనిచ్చాయి. 19

(మిగతా 2లో)

## సీబీఐ అరెస్టుపై కోర్టుకెక్కిన కేజ్రీవాల్



ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసులో సీబీఐ తనను అరెస్టు చేయడాన్ని, రిమాండ్ కు తరలించడాన్ని ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) జాతీయ కన్వీనర్ ఢిల్లీ హైకోర్టులో సవాల్ చేశారు. అలాగే తనను మూడు రోజులపాటు సీబీఐ కస్టడీకి అప్పగిస్తూ జూన్ 26న ట్రయల్ కోర్టు జారీ చేసిన ఆదేశాలను కూడా ఆయన తప్పుబడుతూ కోర్టుకెక్కారు.

సీబీఐ తనను అరెస్టు చేయడం చట్టబద్ధమేనంటూ ఢిల్లీలోని ట్రయల్ కోర్టు జూన్ 26న ఆదేశాలు జారీ చేయడం.. తనను 3 రోజుల సీబీఐ కస్టడీకి అప్పగించిన నేపథ్యంలో ఆయన హైకోర్టును ఆశ్రయించారు. మూడు రోజుల సీబీఐ కస్టడీ ముగియడంతో జూన్ 29న ట్రయల్ కోర్టు కేజ్రీవాల్ ను జులై 12 దాకా అంటే మొత్తం 14 రోజులపాటు జ్యుడీషియల్ కస్టడీకి తరలించాలని ఆదేశించింది.

కేజ్రీవాల్ ను కస్టడీకి ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేసే సమయంలో ట్రయల్ కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ కేసులోని ప్రధాన కుట్రదారుల్లో ఒకరిగా కేజ్రీవాల్ పేరు బయటకు వచ్చిందని గుర్తుచేసింది. అలాగే ఈ కేసు దర్యాప్తు ఇంకా కొనసాగుతున్నందున ఆయన కస్టడీ అవసరమని పేర్కొంది. అంతకుముందు వాదనల సందర్భంగా సీబీఐ ట్రయల్ కోర్టుకు కేజ్రీవాల్ తమ దర్యాప్తుకు సహకరించడం లేదని తెలిపింది. తాము అడిగిన ప్రశ్నలకు

(మిగతా 2లో)

## బంగారుతల్లి సీమా పర్వీన్ కు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాను: సీఎం చంద్రబాబు



ఏపీలో ఇవాళ పెన్షన్ల కోలాహలం నెలకొంది. సీఎం చంద్రబాబు సైతం ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. మంగళగిరి నియోజకవర్గంలోని పలువురికి స్వయంగా పెన్షన్లు అందజేశారు.

ఇక, కూటమి ప్రభుత్వం నుంచి నేడు పెన్షన్ అందుకున్నవారిలో సీమా పర్వీన్ ఒకరు. ఆ అమ్మాయికి పెన్షన్ కు అందించడంపై సీఎం చంద్రబాబు స్పందించారు. బంగారు తల్లి సీమా పర్వీన్ కు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాను అని వెల్లడించారు. అంతేకాదు, పెన్షన్ అందించిన ఫొటోను కూడా పంచుకున్నారు.

చంద్రబాబు ఆమె గురించి ట్వీట్

(మిగతా 2లో)

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు శతశాతం పూర్తి చేయాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఒకటవ తేదీనే అందించాలని, అర్హత కలిగిన పింఛను దారులందరకు వెంటనే అందించి శత శాతం పూర్తిచేయాలని జివిఎంసి కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన విశాఖ దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వంశీ కృష్ణ శ్రీనివాస్ యాదవ్ తో కలసి సచివాలయ కార్యదర్శుల ద్వారా జోన్-4 నందు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేస్తున్న ప్రాంతాలను పరిశీలించారు.

ముందుగా కమిషనర్.., విశాఖ దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ , 4 వ జోనల్ కమిషనర్ ప్రసాద్ రావులతో కలసి జోన్ 4 లో వార్డు 36 నందు ఎ.వి.ఎన్. కాలేజ్ రోడ్డు సమీపంలో పర్యటిస్తూ ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందుతున్నదీ ,లేనిదీ అని పింఛను దారులను అడిగి తెలుసుకున్నారు. వాసుపల్లి ముత్యాలమ్మ అనే ఫించను దారురాలకు, కరీమున్నీసా బేగం అనే ఒంటరి మహిళకు ఎన్టీఆర్ భరోసా పింఛనులను, ఎన్టీఆర్ భరోసా కరపత్రాలను శాసనసభ్యులు చేతుల మీదుగా అందించారు. శాసనసభ్యులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం జూలై 1వ తేదీ నుంచి ఎన్టీఆర్ భరోసా పేరున పింఛన్లను 3000 నుండి 4000 రూపాయలకు పెంచి అందిస్తుందని ఈ విషయాన్ని పింఛను దారులు గమనించాలని పింఛనుదారులకు తెలిపారు.

అనంతరం కమిషనర్ జోన్-3 లో వార్డు 16 నందు రజక వీధిలో సచివాలయ

(మిగతా 2లో)

## ప్రతి కార్యాలయంలో ఇంటర్నల్ కమిటీ ఏర్పాటు కావాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసే మహిళా ఉద్యోగులు, ఎటువంటి లైంగిక వేధింపులకు గురికాకుండా ఉండేందుకు ప్రతి కార్యాలయంలో ఇంటర్నల్ కమిటీని ఏర్పాటు చేయాలని జిల్లాస్థాయి ఫిర్యాదుల కమిటీ (డిస్ట్రిక్ట్ లోకల్ కంప్లైంట్స్ కమిటీ) ఛైర్ పర్సన్ డా. పి.ఉషా వెల్లడించారు. అధికారులు కమిటీని ఏర్పాటుచేయకపోతే రూ.50వేల జరిమానా విధించబడుతుందని అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం జిల్లా అధికారులతో ఆమె సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో పనిచేసే మహిళా ఉద్యోగులు లైంగిక వేధింపుల నుంచి రక్షించడానికి, సురక్షితమైన పని వాతావరణాన్ని కల్పించడానికి 2013సం.లో పోష్ చట్టం అమల్లోకి వచ్చిందన్నారు. ఈ చట్టం ద్వారా 10 మందికి మించి సిబ్బంది ఉన్న కార్యాలయాల్లో మహిళా ఉద్యోగుల మనోభావాలు దెబ్బతినేలా మాట్లాడిన, లైంగిక చర్యలకు పాల్పడిన అటువంటి అధికారులు, యజమానులు శిక్షార్హులు అవుతారని స్పష్టం చేశారు. సురక్షిత పని వాతావరణం, రక్షణ లేని మహిళా ఉద్యోగుల ఫిర్యాదులను స్వీకరించేందుకు జిల్లాస్థాయి ఫిర్యాదుల కమిటీ ఉందని, దానికి ఛైర్ పర్సన్ గా తాను, కార్యదర్శిగా జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖాధికారి డా. జి. జయదేవి ఉంటున్నట్లు చెప్పారు. జిల్లా స్థాయితో పాటు ప్రతి కార్యాలయంలో

(మిగతా 2లో)

## ఢిల్లీ హైకోర్టులో కవితకు నిరాశ..



ఢిల్లీ: భారాస ఎమ్మెల్సీ కవితకు ఢిల్లీ హైకోర్టులో నిరాశ ఎదురైంది. ఢిల్లీ మద్యం కేసులో అరెస్టయిన ఆమె బెయిల్ కోరుతూ దాఖలు చేసిన రెండు వేర్వేరు పిటిషన్లను ఢిల్లీ ఉన్నత న్యాయస్థానం తిరస్కరించింది. సీబీఐ, ఈడీ తనపై నమోదు చేసిన కేసుల్లో బెయిల్ మంజూరు చేయాలంటూ ఆమె ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. మద్యం కేసులో ప్రమేయం ఉందన్న ఆరోపణలతో మార్చి 15న ఈడీ అధికారులు కవితను అరెస్టు చేసి ఢిల్లీకి తరలించిన విషయం తెలిసిందే. వారం రోజుల ఈడీ కస్టడీ అనంతరం జ్యుడీషియల్ కస్టడీకి తరలించాక.. ఏప్రిల్‌లో విచారణ సందర్భంగా సీబీఐ రెండు రోజుల పాటు తమ కస్టడీలోకి తీసుకొని ప్రశ్నించింది. ఆ తర్వాత ఆమెను అరెస్టు చేసినట్లు ప్రకటించింది. తర్వాత ఆమెను కోర్టులో హాజరు పరచగా.. 14 రోజులు రిమాండ్ విధిస్తూ కోర్టు ఉత్తర్వులు ఇచ్చిన నేపథ్యంలో ప్రస్తుతం కవిత జ్యుడీషియల్ కస్టడీలో ఉంటున్నారు.

దీంతో తనపై సీబీఐ, ఈడీ నమోదు చేసిన కేసులపై బెయిల్ కోరుతూ గతంలో రెండు వేర్వేరు పిటిషన్లను ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో కవిత దాఖలు చేయగా.. విచారించిన ఆ న్యాయస్థానం బెయిల్ నిరాకరించింది. దీంతో ట్రయల్ కోర్టు ఉత్తర్వులను ఆమె ఢిల్లీ హైకోర్టులో సవాల్ చేశారు. కవితను నిరాధార ఆరోపణలతో అరెస్టు చేశారని, ఒక పార్టీకి కీలక నేతగా ఉన్నా ఆమెకు ఎలాంటి అవకాశాలు కల్పించకుండా ఉంచారంటూ ఆరోపిస్తూ ఆమె తరపు న్యాయవాదులు వాదించారు. ఈడీ, సీబీఐ తరపున వాదనలు వినిపిస్తూ.. ఢిల్లీ మద్యం కేసులో

(మిగతా 2లో)

## జిల్లాలో ఫించన్ల పండుగ : వంగలపూడి అనిత



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** నూతన ప్రభుత్వం ఏర్పడిన తదుపరి మొట్టమొదట సారిగా జిల్లాలో ఫించన్ల పండుగ ప్రారంభమైయిందని రాష్ట్ర హోమ్ శాఖ మంత్రి వంగలపూడి అనిత అన్నారు. సోమవారం ఉదయం ఎస్. రాయవరం మండలం పెదగుమ్మలూరు మండలంలో ఫించన్ల పంపిణీ కార్యక్రమన్ని మంత్రి వంగలపూడి అనిత లాంచనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా హోమ్ మినిష్టర్ వంగలపూడి అనిత మాట్లాడుతూ పింఛను పథకంలో లబ్దిదారులైన వృద్ధులు, వితంతువులు, విభిన్న ప్రతిభావంతులకు ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా ఫించను సొమ్ము పంపిణి చేయడం జరుగుతుందని ఎవరికి ఎటువంటి ఇబ్బందులు ఏర్పడ కుండా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. లబ్దిదారులకు రావలసిన ఎరియర్స్ తో కలిపి ఫించను పంపిణీ చేయడం జరుగు తుందన్నారు. అనంతరం ఫించను దారుల తో కలసి పంచాయతీ కార్యాలయంలో సహపంక్తి భోజనాలు చేశారు.



# ప్రతీ సమస్యకు పరిష్కారం చూపాలి - పెన్షన్లు పంపిణీ పూర్తిచేయాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో పెన్షన్లు పంపిణీ కార్యక్రమాన్ని ఈరోజే పూర్తిచేయాలని జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సి.విష్ణు చరణ్, జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్.శోబిక , జిల్లా రెవెన్యూ అధికారి జి.కేశవ నాయుడులతో కలిసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పెన్షన్లు పంపిణీ వెంటనే పూర్తిచేయాలని మండల అభివృద్ధి అధికారులను ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పెన్షన్లు పంపిణీ కార్యక్రమాన్ని పర్యవేక్షించాలని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం లో ప్రజలు తెలియజేసిన ప్రతీ సమస్యకు పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. శానిటేషను, కాలువలలో పూడికతీత పనులు సక్రమంగా చేపట్టాలన్నారు. వర్షాలు పడి కాలువలలో నీరు చేరుటమూలంగా త్రాగునీరు కలుషితమగుటకు అవకాశం కలదని, మంచి నీటి పైపులు తనిఖీ చేసి ఎక్కడైనా లీకులు ఉంటే పైపులు మార్చాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల్లో ప్రతీ రోజూ చేతులు శుభ్రపరిచే కార్యక్రమం చేపట్టాలని, చేతులు ఎలా శుభ్రపరచుకోవాలో పిల్లలకు వివరించాలని తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 121 అర్జీలు అందాయి.

ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమంలో అందిన అర్జీలు వివరాలు ఈ విధంగా ఉన్నాయి.

పార్వతీపురం మండలం లక్ష్మీపురం రెవెన్యూ పరిధిలో కృష్ణం నాయుడు చెరువు ఆయకట్టు లో 100 ఎకరాలు పల్లం భూమి ఉందని, 2023 లో వర్షాలు కారణంగా మదుము పూర్తిగా పోయిందని, డిపార్ట్మెంట్ వారు మట్టితో తాత్కాలికంగా కప్పారని, గత వారంలో కురిసిన వర్షాలకు మధుము పూర్తిగా పాడైపోయిందని, నీరంతా పొలంలోకి వచ్చి పడుతుందని, కృష్ణం నాయుడు చెరువు మదుము బాగు చేయాలని లక్ష్మీపురం గ్రామ రైతులు అర్జీ అందజేశారు.

కొమరాడ మండలం మార్కండ పుట్టి గ్రామపంచాయతీ పరిధిలో గల రెండు గ్రామాలు లో ఉన్నా గ్రామీణ రక్షిత మంచినీటి పథకం ట్యాంకులును ఓ.హెచ్.ఆర్.ఎస్ లును పూర్తిగా పాడైపోయినందున వాటి మరమ్మత్తులు లేదా క్రొత్తగా నిర్మాణాలు చేపట్టాలని గ్రామ సర్పంచ్ జె. ఇందిరమ్మ, గ్రామస్తులు వినతి పత్రం సమర్పించారు.

పార్వతీపురం మండలం, యం.ఆర్. నగరం గ్రామస్తులు అర్జీ అందజేస్తూ జూలై నెలకు సంబంధించి నిత్యవసర సరుకులు గత నెల 28 న పార్వతీపురం ఎమ్.ఎల్.ఎస్ పాయింట్ నుంచి గొడౌన్ ఇన్చార్జ్ సివిల్ సప్లయి లారీ ద్వారా నిత్యవసర సరుకులు పంపించారని, మా గ్రామ సర్పంచ్ భర్త వైస్ ప్రెసిడెంట్ వంగపండు త్రినాధ నాయుడు మా గ్రామములో గల శ్రీ సత్యనారాయణ స్వామి ఆలయములో స్టాక్ పాయింట్ పెట్టమంటున్నారని, ప్రజలు మాత్రము ఆ కోవెల దగ్గర కాక డీలర్ పాయింట్ దగ్గర సరుకులు దించమని కోరుతున్నారని, సర్పంచ్ కు డీలర్ పాయింట్ దగ్గర పెట్టడం నచ్చక వచ్చిన బియ్యం లారీని తిరిగి ఎం.ఎల్.ఎస్. పంపించేశారని, గ్రామస్తులు అందరికీ ప్రభుత్వం వారి బియ్యం అందక ఇబ్బంది పడుతున్నామని, న్యాయం చేయవలసిందిగా కోరారు.

మక్కువ మండలం పెద్ద ఊట గెడ్డ గ్రామ రెవెన్యూలో సర్వేనెంబర్ 22/5 లో 2-50 సెంట్లు భూమి కలదని, మా భూమిని వేరే వారు ఆక్రమణ చేస్తున్నారని, మా భూములకు స్వయంగా దర్యాప్తు జరిపించి, భూమిని అతిక్రమించకుండా తగు చర్యలు తీసుకోవాలని బి. శంకర్రావు దరఖాస్తు అందజేశారు.

పార్వతీపురం మండలం వై కే యం కాలనీకి చెందిన దాసరి శ్యామల గత 20 సంవత్సరాలు నుండి అద్దె ఇంట్లో నివసిస్తున్నామని, గత ప్రభుత్వంలో నవరత్నాలు - పేదలందరికీ ఇళ్ళు అనే పథకంలో ఇళ్ల స్థలం పట్టా ఇచ్చారు కానీ, ఇంతవరకు స్థలం మంజూరు చేయలేదని, ఇల్లు స్థలం మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు.

కురుపాం మండలం గుమ్మిడిగూడ గ్రామానికి చెందిన యు.శోబన్న వ్యవసాయం చేసుకొనుటకు గాను ట్రాక్టర్ తొట్టి ఇప్పించాలని కోరారు.

లిపాచిపెంట మండలం పంచలి గ్రామానికి చెందిన ఎ. నారాయణమ్మ తన భర్త 02.06.2024 తేదీన మరణించారని, ఆయన యొక్క మరణ ధ్రువీకరణ పత్రం ఇప్పించి విడో పెన్షన్ మంజూరు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామ పంచాయతీ అధికారి బలివాడ సత్యనారాయణ, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ పి. డి. కె రామచంద్ర రావు ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మంగళవారం 02-07-2024
క్రోధి నామ సంవత్సరము
ఉత్తరాయణం, గ్రీష్మరుతువు
జ్యేష్ఠమాసం

పంచాంగం

| | |
|---|---|
| తిథి | : బ. ఏకాదశి ఉ. 08.16 |
| నక్షత్రం | : భరణి ఉ. 06.28 |
| వర్జ్యం | : సా. 05.02 ల 06.32 |

## విశాఖలో ఆంధ్రా ప్రీమియర్ లీగ్ ప్రారంభించిన రాయలసీమ కింగ్స్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** వైజాగ్‌లోని వై.ఎస్.రాజశేఖరరెడ్డి ఎసిఎ-విడిసిఎ క్రికెట్ స్టేడియం వేదికగా గత సీజన్ ఆంధ్రా ప్రీమియర్ లీగ్ ఛాంపియన్స్ అయినటువంటి రాయలసీమ కింగ్స్.... కోస్టల్ రైడర్స్‌పై 7 వికెట్ల తేడాతో విజయం సాధించింది.

మొదటగా కోస్టల్ రైడర్స్ తమ నిర్ణీత 20 ఓవర్లలో 149/7 స్కోరుతో 150 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించారు. కెప్టెన్ షేక్ రషీద్ అజేయంగా కొట్టిన 87 పరుగులతో టీం 125 పరుగుల మార్కును అధిగమించింది. మిగిలిన జట్టు అంతగా రాణించలేకపోయింది. రాయలసీమ కింగ్స్ తరపున సత్యనారాయణరాజు, బోధల వినయ్‌కుమార్‌లు చెరో 2 వికెట్లు తీయగా, షేక్ మహ్మద్ రఫీ, అంజనేయులు, షేక్ కమరుద్దీన్ తలో వికెట్ తీశారు.

బ్యాటింగ్‌కు దిగిన రాయలసీమ కింగ్స్ కెహెచ్ వీరారెడ్డి, వైస్ కెప్టెన్ డిబి ప్రశాంత్ కుమార్‌లు ఘనమైన ఆరంభాన్ని అందించడంతో ప్రత్యర్థి జట్టు అవాక్కయ్యారు. ఓపెనర్లు వరుసగా 23 మరియు 38 పరుగులకు ఔట్ అయినప్పటికీ రోషన్ కుమార్ 24 బంతుల్లో 47 పరుగులు చేయడంతో మ్యాచ్ ఊపందుకుంది. వంశీ కృష్ణ, సాయి శ్రవణ్ చివరికి 5 ఓవర్లు మిగిలి ఉండగానే తమ జట్టు విజయాన్ని సొంతం చేశారు.

# అట్టహాసం గా పింఛన్లు పంపిణి - పాల్గొన్న ఎం ఎల్ ఏ గంటా



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర వ్యాప్తంగా ఎన్టిఆర్ భరోసా పింఛన్ల పంపిణి కార్యక్రమం అట్టహాసం గా ప్రారంభమైనది. దీనిలో భాగం గా భీమిలి అర్బన్, రూరల్ ప్రాంతాలలో అధికారులు, సచివాలయాల సిబ్బంది ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపించేశారు. భీమిలి జోన్ లో1వ డివిజన్ చిట్టివలస, 2 వ డివిజన్ బ్యాంక్ కోలనీ, 3 వ డివిజన్ ఎగువపేట ప్రాంతాలలో జరిగిన కార్యక్రమం లో స్థానిక ఎం ఎల్ ఏ గంటా శ్రీనివాసరావు స్వయం గా లబ్ధిదారులకు పింఛన్లు పంపిణి చేసారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ గతం లో ఎన్నడూ లేనంతగా పింఛన్లు పంపిణి కార్యక్రమం ఒక పండుగ వాతావరణం ను తలపించేదిగా ఉందని అన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయం లో సూపర్ సిక్స్ మేనిఫెస్టో లో మొదటిది అయినా పింఛన్లు 4 వేలు కు పెంచి 3 నెలల బకాయిలతో మొత్తం 7 వేల రూపాయిలను పంపిణి చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకొన్నారని అన్నారు.రాష్ట్రం లో సంక్షేమం తో పాటు అభివృద్ధికూడా త్వరితగతిన జరుగుతుందని ఆయన అన్నారు. కార్యక్రమం లో 3 వ డివిజన్ కార్పొరేటర్ గంటా అప్పలకొండ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు,పార్టీ నియోజక వర్గ ఇంచార్జి కోరాడ రాజబాబు జోనల్ కమిషనర్ కనకమహలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వైజాగ్ వారియర్స్ టైటిల్ స్పాన్సర్ గా ఫన్88 న్యూస్ ఒప్పందం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రా ప్రీమియర్ లీగ్ యొక్క ప్రస్తుత సీజన్ కోసం తమ అధికారిక టైటిల్ స్పాన్సర్‌గా Fun88 న్యూస్‌తో వైజాగ్ వారియర్స్ జట్టు తమ స్పాన్సర్‌షిప్ ఒప్పందాన్ని ప్రకటించింది. వైజాగ్ వారియర్స్ జట్టు సహ యజమాని డాక్టర్ నరేంద్ర రామ్ చేసిన ఈ ప్రకటన, APL-2024 కోసం సన్నద్ధమవుతున్న జట్టుకు ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది.

వైజాగ్ వారియర్స్ జట్టు బోర్డ్ ఆఫ్ కంట్రోల్ ఫర్ క్రికెట్ ఇన్ ఇండియా చేత గుర్తించబడిన APL లోని అగ్ర పోటీ జట్లలో ఒకటి, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ద్వారా 2022లో APL లో అడుగు పెట్టినప్పటినుంచి ఆంధ్రప్రదేశ్‌లో క్రికెట్‌ను ప్రోత్సహించడంలో కీలకపాత్ర పోషిస్తోంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్) లేదా జాతీయ జట్టుకు చేరుకునే సామర్థ్యంతో ఆటగాళ్లకు తమ నైపుణ్యాలను ప్రదర్శించడానికి వేదికను అందించడంతోపాటు యువ ప్రతిభను పెంపొందించడం ఈ లీగ్ యొక్క లక్ష్యం.

## (మొదటి పేజీ తరువాయిలు)

### పోలీస్ శాఖలో అవినీతి సహించం

సందర్భముగా మా నగర పోలీసు శాఖ లో ఉన్న ప్రతీ ఒక్కరికీ ప్రథమముగా రెండు విషయాలు చెప్తున్నాను మొదటిది మనం ప్రజా సేవా చేయడానికై ఉన్నామని కాబట్టి ఎవరైనా పోలీస్ స్టేషన్ కి వస్తే కూర్చోబెట్టి మర్యాద ఇవ్వాలని, సామాన్యులు ఏమైనా చెప్పదలచుకుంటే వారి మాటలు శ్రద్ధగా వినాలని, ఎవరి పట్లా తప్పుగా ప్రవర్తించరాదనీ తెలిపారు, రెండవది ఎక్కడా అవినీతికి చోటు లేదని, ఎవరైనా అవినీతికి పాల్పడితే తక్షణం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ, నేను ఉన్నంతవరకూ నగర పరిధిలో అందరూ నిజాయితీగా పనిచేయాలని, అవినీతి జరిగితే సహించేది లేదు అని తెలిపారు, అదేవిధముగా నేను నగర పోలీసు కమిషనరేట్ పరిధిలో పనిచేస్తున్న పోలీసు సిబ్బందికి సంక్షేమం కూడా అందేటట్లు చూస్తానని, పగలూ రాత్రీ 24/7 విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి అన్ని వసతులూ అందించేందుకు ప్రయత్నిస్తానని తెలిపారు.ఈ సందర్భముగా సిపి 7995095799 నెంబరును పత్రికా ముఖముగా తెలిపారు, నగర ప్రజలకు ఏదైనా ఇబ్బందిగా ఉంటే, ఏదైనా సమస్య ఉంటే, ఏదైనా ఇన్ఫర్మేషన్ ఉంటే, ఏదైనా అన్యాయం జరిగితే, న్యాయం జరగడం లేదు అనే బాధ ఉంటే, పోలీసు స్టేషన్ కు వెళ్లినా ఫిర్యాదు తీసుకోవడం లేదు అంటే, ఏటువంటి సమస్య ఉన్నా 24/7 నేను పై నంబరు ద్వారా అందుబాటులో ఉండడం జరుగుతుంది. ఈ నెంబరును వినియోగించుకొని నాకు కాల్ చేయండనీ, నేను మీటింగ్ లలో ఉండి మాట్లాడడం వీలుకానప్పుడు తిరిగి కాల్ చేస్తానని, కాబట్టి ఏదైనా సమస్య ఉంటే ఎస్ ఎం ఎస్ పెట్టండి, వాట్సాప్ చేయండి, వీడియో, ఆడియో లేదా వాయిస్ మెసేజ్ పెట్టండి అందువలన 24/7 ప్రజల సమస్యల పరిష్కారం కొరకు అందుబాటులో ఉండడం జరుగుతుంది, అన్ని సమస్యలను పరిస్కరించలేకపోవచ్చు కానీ సాధ్యమైనంత మేరకు అన్ని సమస్యలను పరిష్కరించడం కోసం కృషి చేయడం జరుగుతుంది. ఈ నెంబరు ప్రజలు మాత్రమే కాకుండా మా సిబ్బంది , హోం గార్డ్స్ స్థాయి నుండి, కాంట్రాక్ట్ ఉద్యోగులు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, పోలీసు శాఖ ఉద్యోగులు ఎవరైనా ఏదైనా సమస్య ఉంటే అది శాఖాపరంగా అయిఉండవచ్చు, కుటుంబపరముగా అయి ఉండవచ్చు , సదరు సమస్యను నాకు తెలియజేస్తే సాధ్యమైనంత వరకూ ఆ సమస్యను పరిష్కరించడం కోసం ప్రయత్నిస్తాను అని అన్నారు.మరో మారు విశాఖ నగర పోలీసు కమిషనరేట్ పరిధిలో గల ప్రజలు అందరూ 7995095799 నంబరును సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నానని తెలిపారు, కాబట్టి నగర ప్రజలు యెటువంటి సమాచారం కలిగి ఉన్నా, ఎవరైనా పోలీసులు పట్టించుకోవడం లేదన్నా, యెటువంటి సమస్యలు ఉన్నా పై నంబరు ద్వారా స్వయంగా నాకు తెలియజేయండి, ముఖ్య విషయం ఏమిటంటే పై నంబరు కేవలం నా వద్ద మాత్రమే ఉంటుంది, యెటువంటి ఇన్ఫర్మేషన్ ఇచ్చినా, ఫిర్యాదు ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచడం జరుగుతుంది. కాబట్టి ఏటువంటి సందేహం లేకుండా నిర్భయముగా, ధైర్యముగా ముందుకు వచ్చి పై నంబరును సద్వినియోగం చేసుకోవాలని తెలియజేయడం జరుగుతుంది అని తెలిపారు.

### ఏమిచ్చి మీ రుణం తీర్చుకోగలను?

#### ఆఖరి శ్వాస వరకు ప్రజల కోసమే పనిచేస్తా

జల్ జీవన్ మిషన్ గురించి అధికారులతో మాట్లాడా. ఈ మిషన్‌కు కేంద్రం నుంచి బాగా నిధులు వస్తాయి. రాష్ట్ర వాటా ఇస్తే చాలు.. కేంద్రం నుంచి పూర్తిగా నిధులు వస్తాయి. కీలకమైన గ్రామీణాభివృద్ధి శాఖ పనులను గత పాలకులు విస్మరించారు. మండుటెండల్ని సైతం లెక్క చేయకుండా ఎన్నికల్లో పనిచేసిన నా కోసం పనిచేశారు. ఏమిచ్చి జనసైనికుల రుణం తీర్చుకోగలను. నేను అనుకున్న ఆశయం కోసం మీరంతా చేతులు కలిపినందుకు ఎన్నిసార్లు శిరస్సు వంచి నమస్కరించినా ఆ కృతజ్ఞత సరిపోదు. అరాచక పాలన, దాష్టీకాలను ఎదురొడ్డి మరీ నిలబడ్డారు. మీరంతా జనసేనకు బలం ఇవ్వడం కాదు.. ఐదుకోట్ల మంది ప్రజలకు బలాన్నిచ్చారు. జనసేన నేతలు లేని ఊరుంటుందేమో నాకు తెలియదు గానీ.. జనసైనికులు, వీరమహిళలు లేని ఊరుండదు" అని పవన్ వ్యాఖ్యానించారు.

### గ్యాస్ వినియోగదారులకు శుభవార్త.. తగ్గిన సిలిండర్ ధర

కిలోల వాణిజ్య సిలిండర్ ధర రూ.30 తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నాయి ఆయిల్ కంపెనీలు. ప్రస్తుతం ఢిల్లీలో ధర రూ.1,646కు దిగొచ్చింది. కొత్త ధరలు నేటి నుంచే అమల్లోకి వచ్చాయి.

దేశీయ గ్యాస్ సిలిండర్ ధరలో మార్చి నుంచి ఎలాంటి మార్పు లేదు. చివరిసారిగా మార్చి 9న గృహోపకరణాల గ్యాస్ సిలిండర్ల ధరలను రూ.100 తగ్గించారు. అంతకు ముందు ఆగస్టు 30న దేశవ్యాప్తంగా డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ ధర రూ.200 తగ్గింది. గత 10 నెలల్లో డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ల ధరలో కేవలం రెండు మార్పులు మాత్రమే కనిపించాయి.

**దేశంలోని ప్రధాన నగరాల్లో కమర్షియల్ సిలిండర్ ధరలు**

ఢిల్లీ- రూ.1,646, హైదరాబాద్ - రూ.1,872, విజయవాడ - రూ.1,832, విశాఖపట్నం - రూ.1,704, ముంబయి - రూ.1,598, కోల్‌కతా - 1,756, చెన్నై - రూ.1,809, బెంగళూరు - రూ.1,724, తిరువనంతపురం - రూ.1,676.

### సీబీఐ అరెస్టుపై కోర్టుకెక్కిన కేజ్రీవాల్

నేరుగా సమాధానాలు ఇవ్వడం లేదని తెలిపింది.

ఇప్పటికే ఈ కేసులో ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఆయన్ను మార్చి 21న అరెస్టు చేసింది. ఢిల్లీ ప్రభుత్వ నూతన మద్యం విధానంలో భారీగా డబ్బు చేతులు మారిందని.. ఇందులో మనీలాండరింగ్ జరిగిందన్న ఆరోపణలపై ఈడీ ఈ కేసు నమోదు చేసింది. ఈ కేసులో ఢిల్లీలోని ట్రయల్ కోర్టు ఇటీవల ఆయనకు బెయిల్ ఇవ్వగా ఢిల్లీ హైకోర్టు దానిపై స్టే విధించింది.

ఈ కేసులో 17 మందిని నిందితులుగా పేర్కొంటూ ఈడీ ఇప్పటికే నాలుగు చార్జిషీట్లు కోర్టులో దాఖలు చేసింది. కేజ్రీవాల్ కు అత్యంత సన్నిహితుల్లో ఒకరైన ఆప్ మీడియా ఇన్ చార్జి విజయ్ నాయర్ వివిధ మద్యం తయారీ సంస్థలు, మద్యం వ్యాపారులను ముడుపులు అడిగారని ఈడీ ఆరోపిస్తోంది. ముడుపులు ఇచ్చే సంస్థలు, వ్యాపారులకు అనుకూలంగా 2021-22 ఎక్సైజ్ పాలసీలో నిబంధనలు పొందుపరుస్తామని ఆయన హామీ ఇచ్చినట్లు ఈడీ పేర్కొంది. ఇందుకు అంగీకరించిన సౌత్ గ్రూప్ సహా కొన్ని సంస్థలతోపాటు కొందరు వ్యాపారుల నుంచి సుమారు రూ. 100 కోట్ల ముడుపులు తీసుకున్నారని తెలిపింది. ఆ సొమ్మును హవాలా మార్గం ద్వారా పార్టీ ఖాతాలోకి మళ్లించారని.. అందులో సుమారు రూ. 44 కోట్లను 2021-22 గోవా అసెంబ్లీ ఎన్నికల్లో ఖర్చు చేశారని వివరించింది.

ఎక్సైజ్ పాలసీపై రాజకీయ దుమారం రేగడంతో ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా 2022 జూలైలో ఈ వ్యవహారంపై సీబీఐ దర్యాప్తునకు ఆదేశించింది. దీంతో కేజ్రీవాల్ ప్రభుత్వం ఎక్సైజ్ పాలసీని రద్దు చేసింది.

### బంగారుతల్లి సీమా పర్వీన్ కు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాను: సీఎం చంద్రబాబు

చేయడానికి బలమైన కారణమే ఉంది. గతంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం సీమా పర్వీన్ పెన్షన్ తొలగించిందని అప్పట్లో విపక్ష నేతగా ఉన్న చంద్రబాబు మండిపడ్డారు. విభిన్న ప్రతిభావంతురాలైన సీమా పర్వీన్ కు ఇచ్చే పెన్షన్ తొలగించడానికి మనసెలా వచ్చింది 18 ఏళ్లు వచ్చినా తల్లిదండ్రుల చేతులపై పెరుగుతున్న ఈ బిడ్డ పెన్షన్ తొలగిస్తారా ఇంట్లో 300 యూనిట్ల విద్యుత్ వాడారని పెన్షన్ కట్ చేయడం ఏంటి అంటూ గతేడాది ఏప్రిల్ లో ట్వీట్ చేశారు.

ఇప్పుడామెకు తమ ప్రభుత్వం పెన్షన్ పునరుద్ధరించిందన్న విషయాన్ని సీఎం చంద్రబాబు సంతోషంగా వెల్లడించారు.

### ఎన్టీఆర్ భరోసా పింఛన్లు శతశాతం పూర్తి చేయాలి

వార్డు కార్యదర్శులు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేస్తున్న విధానాన్ని 3వ జోనల్ కమిషనర్ విజయలక్ష్మితో కలిసి పరిశీలించారు. రజక వీధిలో ఎదురుపాకల సత్యవతి, పెనుగుర్తి చిన్నమ్మలు అనే పింఛనుదారులకు పింఛను తో బాటు ఎన్టీఆర్ భరోసా కరపత్రాన్ని అందించి జులై ఒకటవ తేదీ నుండి రాష్ట్ర ప్రభుత్వం 3000 ఇస్తున్న ఫించనును 4 వేల రూపాయలకు పెంచి అందిస్తుందని కమిషనర్ వారికి తెలిపారు. ఈ పర్యటనలో 3, 4 జోనల్ కమిషనర్లతో మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పింఛన్లను అందరికీ ఈరోజే అందించి శతశాతం ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని వారిని ఆదేశించారు.

ఈ పర్యటంలో యు సి డి -ఏ పి డి లు దుర్గాప్రసాద్, పుణ్యవతి తదితరులు పాల్గొన్నారు.

### ప్రతి కార్యాలయంలో ఇంటర్నల్ కమిటీ ఏర్పాటు కావాలి

ఒక ఇంటర్నల్ కమిటీ (ఐసి) ఉండాలని, అందులో ఒక మహిళా ఉద్యోగిని చైర్ పర్సన్ గా నియమించాలని సూచించారు. అలాగే ప్రతి మాసం ఆయా కార్యాలయాల్లో జరిగే లైంగికదాడుల వివరాలతో పాటు ఎటువంటి సంఘటనలు చోటు చేసుకోలేనట్లయితే నిల్ రిపోర్ట్ సమర్పించాలని కార్యదర్శి డా. జి.జయదేవి జిల్లా అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ఢిల్లీ హైకోర్టులో కవితకు నిరాశ..

కవిత కీలక పాత్రధారి, సూత్రధారి అని కోర్టుకు తెలిపారు. ప్రస్తుతం ఢిల్లీ మద్యం కేసు కీలక దశలో కొనసాగుతున్న తరుణంలో ఆమెకు బెయిల్ మంజూరు చేస్తే సాక్ష్యాలు తారుమారు చేసే అవకాశం ఉందని వాదించారు. అందువల్ల ఎట్టిపరిస్థితుల్లో ఆమెకు బెయిల్ మంజూరు చేయొద్దని కోరారు. సీబీఐ, ఈడీ వాదనల్ని పరిగణనలోకి తీసుకున్న కోర్టు కవిత పిటిషన్లను తిరస్కరిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది.

## పింఛన్ల పంపిణీని పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను పంపిణీని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పర్యవేక్షించారు. సంబంధిత గ్రామ, వార్డు లలో సిబ్బంది ఉదయం గం.6.00 లకు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. పంపిణీ కార్యక్రమం సక్రమంగా జరిగే విధంగా క్షేత్ర స్థాయిలో అధికారులు పర్యటిస్తూ పర్యవేక్షిస్తున్నారు. పార్వతీపురం కొత్తవలస గ్రామ సచివాలయం, గరుగుబెల్లి మండలం సంతోష పురం గ్రామం లోని పింఛన్లను సోమవారం పంపిణీ ని జిల్లా కలెక్టర్ గారు పరిశీలించారు. లబ్ధిదారుల ఇంటికి వెళ్లి వివిధ రకాల సామాజిక పింఛన్లను అందజేసి రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశ పత్రాన్ని అందజేశారు. పెన్షన్ల స్లిప్పులు అందజేస్తున్నదీ లేనిది అడిగి తెలుసుకున్నారు. గ్రామ వార్డు సచివాలయం సిబ్బంది సతశాతం పింఛన్ల పంపిణీ సాయంత్రానికి జరగాలని ఆదేశించారు. ఉదయం గం.8.00 లకు 25 శాతం పింఛన్ల పంపిణీ పూర్తి అయిందని తెలిపారు.

# విశాఖ సమాచారమ్

మంగళవారం 02-07-2024


## స్పర్శ కు ఇంత బలం ఉందా?

మరణశయ్యపై ఉన్న ఒక తండ్రి అస్పష్టంగా కొడుకు కోసం తల్లడిల్లి పోతున్నాడు. తన రక్త సంబంధపు 'స్పర్శ' కోసం ఆయన తపిస్తున్నాడని అర్థం అయిన డాక్టర్లు మాటలు రాక మూగ బోయిన ఆయన గొంతు ఏమంటుందో అని... ఒక కాగితం, పెన్ను ఇచ్చారు... బలవంతంగా ఎక్కడ లేని శక్తి కూడ గట్టుకొని డాక్టరు పట్టుకున్న ప్యాడ్ లోని తెల్ల కాగితం పై... 'ప్ర...సా...ద్' అని రాసిన మరుక్షణం ఆయన చెయ్యి జారిపోయింది! డాక్టరు వెంటనే ఆయన కొడుకు ప్రసాద్ కు ఫోన్ చేసి పిలిచారు.

కొడుకు వచ్చి తండ్రి చేతిని తన చేతుల్లోకి తీసుకొని మెల్లిగా ఇలా పట్టుకోగానే మూసుకు పోయిన కళ్ళు తెరుచుకొని తృప్తిగా అతని చేతిని గట్టిగా పట్టుకొని తన 'స్పర్శ' ద్వారా తన శక్తిని కూడగట్టి కొడుకును తనివి తీరా చూసుకొని కళ్ళు మూతలు పడేశాడు!

విచిత్రం ఏమిటంటే గుండె ఆగిపోయినా కూడా ఆతండ్రి చేయి ఇంకా కొడుకును గట్టిగా పట్టుకునే ఉంది!

అదే రక్త సంబంధం మహిమ!! 'స్పర్శ' శాస్త్రంపై డాక్టర్లు విస్తృత పరిశోధనలు చేస్తున్నారు.

ఇద్దరు స్నేహితుల మధ్య 'కరచాలనం' ఎంత ఆత్మీయత వ్యక్తం చేస్తోందో, ఇద్దరు రక్త సంబంధీకులు మధ్య ఒక 'హగ్' కొత్త అనుభూతిని అనురాగాన్ని వ్యక్తం చేస్తుంది. అదే 'స్పర్శ' కున్న గొప్ప తనం!

స్పర్శ యొక్క రోజువారీ రూపాలు, విభిన్నంగా ఉంటాయి. మనకు భావోద్వేగ సమతుల్యతను మరియు మెరుగైన ఆరోగ్యాన్ని తీసుకురాగల మార్గాలపై అత్యాధునిక పరిశోధనలు సత్ఫలితాలు ఇస్తున్నాయి.

'నేను ఉన్నాను!' అనే భరోసా 'స్పర్శ' ద్వారా మాకు ఇవ్వొచ్చు అనే ప్రక్రియ 'భుజం' తట్టడం అంటారు.

కూతురు, కొడుకు చేయి పట్టుకొని తండ్రి వారి కష్టాల్లో 'మై హునా బేటా!' అంటే చాలు వెయ్యి ఏనుగుల బలం వస్తుంది.

వీపు మీద తట్టడం, చేయిపై చేయి వేసి తడుముకోడం-ఇవి మనం సాధారణంగా తీసుకునే రోజువారీ, యాదృచ్ఛిక హావభావాలు!

మన అద్భుతమైన చేతులు నైపుణ్యం తో బంధాలను దగ్గరిగా చేసే ఆ 'స్పర్శ' మీద ఎన్నో పరిశోధనలు జరుగుతున్నాయి.

స్పర్శ శాస్త్రం కరుణ రసం, విషాద రసం, ప్రేమ రసం, రక్త సంబంధ రసం మన ప్రాథమిక భాష గా సైకాలజిస్టులు గుర్తించారు.

ఇటీవలి సంవత్సరాలలో, 'స్పర్శ' ద్వారా వచ్చే కొన్ని అద్భుతమైన భావోద్వేగ మరియు శారీరక ఆరోగ్య ప్రయోజనాలను అధ్యయనాల తరంగం నమోదు చేసింది. మానవ కమ్యూనికేషన్, బంధం మరియు ఆరోగ్యానికి స్పర్శ నిజంగా ప్రాథమికమైనదని ఈ పరిశోధన సూచిస్తుంది.

ఒక స్త్రీ పురుషునికి కోపాన్ని కమ్యూనికేట్ చేయడానికి ప్రయత్నించినపుడు చెయ్యి విదిల్చే స్పర్శ లో ఎంతో ఆగాధం ఇమిడి ఉంటుంది. ఒక స్త్రీకి కరుణను కమ్యూనికేట్ చేయడానికి ప్రయత్నించి నప్పుడు, ఏమి జరుగుతుందో ఆమెకు తెలియదు! కేవలం స్పర్శ మరియు ముఖ కవళికలు లో ఆమె మార్పును డీప్ గా పరిశీలిస్తే తప్ప స్పర్శ విలువ అర్థం కాదు!

నిజానికి, ఈ స్పర్శ అంతు చూసే డాక్టర్లు పరిశోధనలకు వెళుతున్నప్పుడు.. ఇంట్లో భార్య 'గుడ్ డే' అని భర్తకు షేక్ హ్యాండ్ ఇచ్చి పంపితే పరిశోధన చేసే సమయంలో మరో లేడీ డాక్టర్ అభినందిస్తూ ఇచ్చే షేక్ హ్యాండ్ లో ఏదో పవర్ ఉందని కూడా విశ్లేషకులు వివరిస్తున్నారు.

వ్యక్తులు స్పర్శల నుండి ప్రేమ, కృతజ్ఞత, కరుణను గుర్తించడమే కాకుండా ఆ రకమైన స్పర్శల మధ్య తేడాను గుర్తించగలరని మానవ శాస్త్రం అవపోసన పట్టిన డాక్టర్లు చెబుతున్నారు.

టచ్ భద్రత మరియు నమ్మకాన్ని సూచిస్తుందని చూపించే అధ్యయనాలు ఎన్నో కనిపిస్తున్నాయి. వెచ్చని స్పర్శ హృదయనాళ ఒత్తిడిని తగ్గిస్తుంది. ఇది శరీరం యొక్క వాగస్ నాడిని సక్రియం చేస్తుంది, ఇది మన దయగల ప్రతిస్పందనతో సన్నిహితంగా పాల్గొంటుంది మరియు ఒక సాధారణ స్పర్శ 'ప్రేమ హార్మోన్' అని పిలువబడే 'ఆక్సిటోసిన్' విడుదలను ప్రేరేపిస్తుందని కూడా రెండు రోజులు గా అధ్యయనం చేస్తున్న డాక్టర్లు చెప్పారు! ఒక నర్సింగ్ హోమ్ లో నేను ఈ అధ్యయన రచన చేయడానికి ప్రయత్నం చేస్తున్నప్పుడు ఒక గుండె కు సంబంధిన డాక్టరు...నాతో 'నీ గుండె చేజారి పోకుండా చూసుకో బ్రదర్!' అంటే, నేను ఆయనతో అన్న మాటలు 'నిప్పు కు చెదలు పట్టవు సర్!' అన్నప్పుడు.... ఆయన ఆలోచనలో పడ్డారు!

## పదవీ విరమణ పొందిన జిల్లా పోలీస్ అధికారులకు ఘనంగా వీడ్కోలు పలికిన ఎస్పీ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లా పోలీసు కార్యాలయం లో జరిగిన ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎస్పీ కె.వి.మురళీకృష్ణ పదవీ విరమణ పొందిన అనకాపల్లి జిల్లా అదనపు ఎస్పీ (క్రైమ్స్) పి.సత్యనారాయణ రావు, డిటిసి డీఎస్పీ డి.రామవర్మ, మాకవరపాలెం ఎస్సై ఎస్.సన్యాసిరావు, బుచ్చెయ్యపేట ఎస్సై వి.సిహెచ్.నాయుడు, వి.మాడుగుల ఎస్సై ఎస్.నాగరాజు, ఆర్ఎస్ఐ సి.హెచ్.వెంకట రావు, నాతవరం ఏఎస్ఐ డి.బంగారు రాజు, కె.కోటపాడు ఏఎస్ఐ ఆర్.రాముడు, ఆర్మ్డ్ రిజర్వ్ ఏఆర్ఎస్ఐ ఎల్.శంకరరావు లకు ఘనంగా సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మురళీకృష్ణ మాట్లాడుతూ.. పోలీస్ శాఖలో అంకితభావంతో మంచి సేవలు అందించారని, సుదీర్ఘకాలం పాటు విధులు నిర్వర్తించారన్నారు. విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఎక్కడ రాజీ పడకుండా ఉద్యోగ బాధ్యతలు చక్కగా నిర్వర్తించారని ఈ సందర్భంగా ఎస్పీ అభినందించారు. పోలీసు ఉద్యోగం చాలా ఒత్తిడితో కూడుకున్నదన్నారు. ప్రజలకు నేరుగా సేవలు అందించడం పోలీసు ఉద్యోగంలోనే జరుగుతుందన్నారు. అలాంటి ఉద్యోగంలో మనం చేరడం చాలా గొప్ప అదృష్టంగా భావించలన్నారు. పై అధికారులు పోలీస్ శాఖలో సుమారు 35 సంవత్సరముల పైగా ఉమ్మడి జిల్లా మరియు ఇతర జిల్లా లలో వివిధ హోదాల్లో పనిచేసి, విశేష సేవలు అందించి అదనపు ఎస్పీ గా, డీఎస్పీ గా, ఎస్సైలు గా మరియు ఏఎస్సై గా పదవీవిరమణ పొందడం అభినందనీయమన్నారు. సుదీర్ఘ కాలం పాటు పోలీస్ శాఖకు సేవలు అందించుటకు సహాయ సహకారాలు అందించిన వారి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. పదవీ విరమణ తరువాత జీవితాన్ని కుటుంబ సభ్యులతో సంతోషంగా గడుపుతూ, ఆరోగ్యం పై దృష్టి సారిస్తూ ఆనందంగా గడపాలని కాంక్షించారు. పదవీ విరమణ పొందినప్పటికీ జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడు అండగా ఉంటుందని, ఎటువంటి సమస్యలు ఉన్న నేరుగా వచ్చి కలవవచ్చునని ఎస్పీ భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ పి.నాగేశ్వరరావు, ఇన్స్పెక్టర్లు లక్ష్మణ మూర్తి, చంద్రశేఖర్, అప్పలనాయుడు, మన్మధరావు, ఇతర అధికారులు, సిబ్బంది మరియు పదవీ విరమణ పొందిన పోలీసు అధికారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఉపాధి మరియు సాఫ్ట్వేర్ సేవ ఒకే దగ్గర " టెక్ స్పాట్ " ప్రారంభం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నగరానికి చెందిన ప్రముఖ సంస్థ డిజిటల్ వీడియోస్ వారి నిర్వహణ లో " ఏఐ సాఫ్ట్ " ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరికి ఉపాధి మరియు సాఫ్ట్వేర్ రంగ సేవలు గ్రామీణ, పట్టణ స్థాయిలో అందించేందుకు " టెక్ సాఫ్ట్ " ఫ్రాంచైజి లను ఔత్సహిక వ్యక్తులకు ఇచ్చే కార్యక్రమం యొక్క ఫ్లైయిర్ ప్రముఖ సినిమా కెమెరామెన్, సినిమాటోగ్రాఫెర్ 20 పైన నంది అవార్డ్స్ గ్రహీత , దర్శకుడు, నటుడు, ఎడిటర్ శ్రీ మీర్ గారి మరియు యువ పారిశ్రామిక వేత్త శ్రీ ఆదిత్య భూషణ్ మరియు డాక్టర్ మణి భూషణ్ సమక్షము లో వారి స్వహస్తాలతో ఫ్లైయిర్ ను అంగరంగ వైభవంగా సోషల్ మీడియా రోజును పురస్కరించుకొని విడుదల చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ మణి భూషణ్ మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి కల్పన మరియు కృత్రిమ మేధస్సు యొక్క నూతన ఆవిష్కరణ సేవలు ఒకే వేదిక లో లభించే ప్రదేశం " టెక్ స్పాట్ " భారత దేశం మొత్తం మీద ఇలాంటి ఇంటిగ్రెటెడ్ సర్వీస్ హబ్ లను అందరికి అందుబాటులో ఉంచుతున్నామని. ప్రతి ఒక్క నిరుద్యోగ యువత, ఔత్సహికులు ఈ ఫ్రాంచిజ్ తీసుకోని వారికీ ఉపాధి కల్పనకు బాటలు వేసుకోవాలని పిలుపునిచ్చారు. యువ పారిశ్రామిక వేత్త ఆదిత్య మాట్లాడుతూ అభివృద్ధి కి కావాలిసిన సాంకేతిక పరిజ్ఞానం సామాన్య ప్రజలకు అందుబాటులో ఉంటుంది అది కేవలము టెక్ స్పాట్ ద్వారా సాధ్యం అని, వెబ్ సైట్స్, సాఫ్ట్వేర్స్, డిజిటల్ మార్కెటింగ్, డిజిటల్ ఫిలిమ్స్, ఆండ్రాయిడ్ అప్స్, ఆర్టిఫిషల్ ఇంటెజెన్సీ, ట్రాయినింగ్ అండ్ డెవలప్మెంట్ లో యువత భాగస్వామ్యం అవ్వాలని మరింత సనాచారం ఫ్రాంచిజ్ కొరకు 9848418582 కాల్ చేసి వివరాలు పొందవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమం లో సీఈఓ సీత రామస్వామి, ఎడిటర్ నీరజ, ఇతరులు పాల్గొన్నారు.

## రహదారులు నిర్మాణ పనులకు అత్యంత ప్రాధాన్యత




**పాడేరు, (విశాఖ సమాచారమ్):** రహదారుల నిర్మాణ పనులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ స్పష్టం చేసారు. జిల్లాలో జరుగుతున్న ఇంజనీరింగ్ పనులపై గిరిజన సంక్షేమ శాఖ, పంచాయతీరాజ్, పి వేయు, రహదారులు భవనాల శాఖ ఇంజనీరింగ్ అధికారులతో కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం సమీక్షించారు. రంపచోడవరం,చింతూరు డివిజన్ల అధికారులతో వర్చువల్ విధానంలో సమావేశ మయ్యారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు మంజూరు చేసిన పనులు ఎన్ని? ఎన్ని పనులు పూర్తి చేసారు ? ఎన్ని పనులు పురోగతిలో ఉన్నాయని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లను అడిగి తెలుసు కున్నారు. పనులు ప్రారంభించక పోవడానికి గల కారణాలపై ఆరా తీసారు. క్షేత్ర స్థాయిలో ప్రజలకు ఉపయోగ పడే పనులను గుర్తించి ప్రతిపాదనలు చేయాలని ఆదేశించారు. ఇంజనీరింగ్ పనులకు పకడ్బందిగా డేటాను సిద్ధం చేయాలని సూచించారు. డేటా తయారు చేయడవలన అవసరమైన పనులకు ముందుగా ప్రతిపాదనలు తయారు చేయడానికి అవకాశం ఉంటుందాన్నరు. గ్రామాలకు పనులు ప్రతిపాదించేటప్పుడు, అవసరాన్ని గుర్తించి జనాభా ప్రాతిపదికన పనులు చేపట్టాలని చెప్పారు. రహదారులకు వినియోగిస్తున్న మెటీరియల్ వివరాలను , నాణ్యతలపై ఆరాతీసారు. నిర్మాణం చేస్తున్న పనులు విధానం, గ్రామస్తుల నుండి సంబంధిత కాంట్రాక్టర్ నుండి ప్రతి స్పందన సేకరించాలని సూచించారు.

ప్రాధన్యతా క్రమంలో కాంట్రాక్టర్లందరకి సమానంగా బిల్లులు వెల్లించాలని ఆదేశించారు. రోడ్డు నిర్మాణానికి కిలో మీటర్ కు డబ్ల్యూ బి. ఎం. రోడ్డుకి, గ్రావెల్ రోడ్డుకు, బి.టి. రోడ్డు కిలో మీటరుకు ఎంత నిధులు అవసరమవుతాయని ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. బిల్లులు చెల్లించిన తరువాత పనులు చేయకపోతే సంబంధిత కాంట్రాక్టకు భవిష్యత్తులో పనులు అప్పగించ వద్దని చెప్పారు. గోకులం పనులు పూర్తి వేసి వినియోగంలోకి తీసుకుని రావాలని పేర్కొన్నారు. ఐటిడి ఏ ప్రాజెక్టు అధికారులు ఇంజనీరింగ్ పనులను తనిఖీ చేయాలని సూచించారు. ప్రైవేటు భూములలో రహదారులు నిర్మించే టప్పుడు గ్రామ సభ తీర్మానం, సంబంధిత భూమి యజమానికి అంగీకారం తప్పని సరిగా ఎస్టిమేట్స్లో నమోదు చేయాలని స్పష్టం చేసారు. గిరిజన సంక్షేమ శాఖలో ఉపాధి హామీ పనులు, ఆర్టికల్ 275 పనులు, సిసిడిపి ఎస్.సి. ఎ. పనులు గురించి గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ అధికారులు వివరించారు. పంచారాజ్ శాఖ లో వేపడుతున్న భవన నిర్మాణాలు, రహదారుల నిర్మాణాలపై పి.ఆర్. ఇ ఇ, పీ ఐయు లో చేపట్టని పనులను ఇంజనీరింగ్ అధికారులు జిల్లా కలెక్టర్కు వివరించారు.

ఈ సమావేశంలో పాడేరు ఐటిడి ఏ పి ఓ వి. అభిషేక్, రంపచోడవరం పి ఓ సూరజ్ గనోరీ, చింతూరు పి. ఓ చైతన్య, గిరిజన సంక్షేమ శాఖ ఇలు డి. వి. ఆర్. ఎం రాజు, కె. వేణుగోపాల్, పంచాయతీ రాజ్ కొండయ్య పడాల్, పి. ఐ.యు 1 ఇ శ్రీనివాసరావు, రహదారులు భవనాల శాఖ ఇ ఇ బాల సుందరబాబు, డి. ఇలు, ఎ ఇలు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్ర, తెలంగాణ ఉమ్మడి రాష్ట్రాల రౌండ్ టేబుల్ సంస్థ చైర్మన్ భారీ అన్నదానం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** శ్రీ స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ గౌరవ అధ్యక్షులు డాక్టర్. C.M.A జహీర్ అహ్మద్, ఆంధ్ర, తెలంగాణ ఉమ్మడి రాష్ట్రాల రౌండ్ టేబుల్ సంస్థ చైర్మన్ maksood అహ్మద్ ఆధ్వర్యంలో, వివేకానంద సంస్థలో పేదవాళ్లకు భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి రాష్ట్రాల్లో రౌండ్ టేబుల్ సంస్థకు చైర్మన్ గా ఎన్నికైన మక్సుద్ అహ్మద్ని డాక్టర్, సంస్థ అధ్యక్షులు అప్పారావు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ గారు మాట్లాడుతూ, రౌండ్ టేబుల్ సంస్థ వారు, గోషా ఆసుపత్రిలో పేషంట్ల సహాయకులకు 10 రూపాయలకే వివేకానంద సంస్థ వారి ఆధ్వర్యంలో భోజనాలు అందించడం, పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న రౌండ్ టేబుల్ సంస్థ వారిని ఈ సందర్భంగా అభినందించారు. ఈ సందర్భంగా సంస్థకు పలు విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని maksoodahmed తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రౌండ్ టేబుల్ సంస్థ సభ్యులు రవి వర్మ, సంస్థ అధ్యక్షులు అప్పారావు, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## శిథిలమైన కల్వర్టుకు మరమ్మత్తులు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ అనకాపల్లి జోన్ పరిధిలోని 84 వార్డు లోగల లక్ష్మీనారాయణ నగర్ నుండి గొల్ల వీధి పిల్లా వారి వీధికి వెళ్లే మార్గంలో కల్వర్టు శిధిలావస్థకి వచ్చింది. ఆ మార్గం గుండా వెళ్లే వాహనదారులు, ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని పార్టీ నాయకులు 84 వ వార్డు కార్పొరేటర్ చిన్న తల్లి నీలాబాబు దృష్టికి తీసుకువెళ్లారు. చిన్న తల్లి స్పందించి జీవీఎంసీ కమిషనర్ తో మాట్లాడి కల్వర్టుపై పలకలు వేయించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేయాలని కోరారు. ఇంజనీరింగ్ అధికారులు తక్షణ స్పందించి జెసిబి ని పంపించి . ఈ కల్వర్టుపై సిమెంట్ దిమ్మలు వేసి మార్గం వినియోగంలోకి వచ్చేలా చేశారని 84 వార్డు ఇన్చార్జ్ మాధవ్ శెట్టి నీల బాబు తెలిపారు. పార్టీ నాయకుల పర్యవేక్షణలో కార్యక్రమం జరిగిందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ కుప్పిలి జగన్ పిల్లా తారకేస్ కొణతాల అప్పారావు కాండ్రేగులజగదీష్ లగుడు రాజేష్ కుప్పిలి వెంకటేష్ కసిరెడ్డి మురళి కామిరెడ్డి భారత్ మరియు సచివాలయ సిబ్బంది మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ పెంపుతో అవ్వ, తాతల మోముల్లో వెలుగులు



**పాడేరు/హుకుంపేట (విశాఖ సమాచారమ్):** పెన్షన్ పెంపుతో వృద్ధులు, వికలాంగులకు, దీర్గ కాల వ్యాధి గ్రాస్థులకు ఆర్థిక భరోసా చేకూరిందని మఠం పంచాయతీ సర్పంచ్ శాంత కుమారి అన్నారు, సోమవారం ఎన్డిఏ కూటమి నాయకులతో కలసి మఠం పంచాయతీ లో పెన్షన్ పంపిణీ కార్యక్రమం లో ఆమె పాల్గొన్నారు, అనంతరం ఆమె మాట్లాడుతూ ఎన్నికల్లో పెన్షన్ పెంపు హామీలో భాగంగా వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు ఎన్డిఏ ప్రభుత్వం పెంచడం తో అవ్వ తాతల ముఖాల్లో ఆనందం వెళ్ళు విరిసిందన్నారు, ఎన్నికల సమయం లోని మూడు నెలల కొరకు మూడు వేలు, పెంచిన పింఛన్ 4000 కలిపి మొత్తం ఏడు వేల రూపాయలు ను ఎన్డిఏ కూటమి నాయకులు మరియు సచివాలయం సిబ్బంది తో కలిసి లబ్ధిదారులకు అందజేశారు,ఇచ్చిన మాట నెరవేర్చుకున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ,ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ లకు పెన్షన్ దారులు ధన్యవాదములు తెలిపారు, ప్రభుత్వం అందించిన పెన్షన్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ వారిని కోరారు,ఈ కార్యక్రమం లో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్య కొండ బాబు, ఉప సర్పంచ్ అల్లంగి సంజీవ్ వార్డు సభ్యులు మఠం రాములమ్మ,టీడీపీ నాయకులు తమర్భ భీమ్ బాబు, కోరాబు రామ్ బాబు, కొర్ర చిట్టీ బాబు, జనసేన నాయకులు మజ్జి మోహన్, కొర్ర సింహ చలం,వీఆర్ఓ సూర్య ప్రకాష్ రెడ్డి,సచివాలయం సిబ్బంది మోహిని, రామ్ కుమార్, సత్యవతి, కవిత, పెన్షన్ దారులు పాల్గొన్నారు.

## వేగన్ లెదర్ డిజైన్తో రియల్ మీ సీ63 పరిచయం

### రూ. 8,999 ధరల విభాగంలో..




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రియల్ మీ అనేది భారత యువత లో అత్యధిక పేరుగాంచిన బ్రాండ్.ఇది ఈరోజు రియల్ మీ సి 63 యొక్క లాంచ్ ని ప్రకటించింది. ఇది వారి ఛాంపియన్ సిరీస్ యొక్క ఒక అత్యాధునిక బ్రాండ్. రియల్ మీ సి 63 అనేది ఒక తక్కువ ధర కి లభించే స్మార్ట్ఫోన్. ఇది ఈ విభాగంలో వేగన్ లెదర్ డిజైన్ తో వస్తుంది మరియు అది స్టైల్ ని మరియు మన్నిక ని అందిస్తుంది. రియల్ మీ సి 63 45 డబల్యు వేగవంతమైన ఛార్జింగ్ తో వస్తుంది. అది వేగవంతమైన పవర్ అప్ లను మరియు తక్కువ డౌన్ ని అందిస్తుంది. ఇది దృఢమైన 5000mAh బ్యాటరీ ని మరియు రోజంతా ఎక్కువ కాలం వాడేవారికి వాడటం ఎక్కువ కాలం మన్నిక ని అందిస్తుంది. రియల్ మీ సి 63 ఫ్లాగ్ షిప్ స్థాయి అనుభవం తో పాటు ఆధునిక ఫీచర్ లను అనగా ఎయిర్ గెస్చర్స్, రెయిన్ వాటర్ స్మార్ట్ టచ్ ని మరియు అత్యంత ప్రశంసలు పొందిన మినీ క్యాప్సూల్ 2.0 ని అందిస్తుంది.

రియల్ మీ సి 63 యొక్క ఆధునిక ఎడిషన్ ని మా ఛాంపియన్ సిరీస్ కి జోడించడం సంతోషంగా ఉంది అని అన్నారు.రియల్ మీ ద్వారా మేము మన యువ వినియోగదారుల అవసరాలకు మరియు ఊహలకు తగ్గట్టు ఆధునిక టెక్నాలజీ ని అందించాలి అన్న నిబద్ధత తో ఉన్నాము. రియల్ మీ సి 63 అనేది ఈ నిబద్ధత కి ఒక ఉదాహరణ.

# ఈ పండ్లు తింటే వయస్సు గుర్తించలేనంత యవ్వనంగా ఉంటారు



మనలో చాలామంది సంవత్సరం గడుస్తున్న కొద్దీ వయసు మీద పడుతుందని తెగ బాధ పడుతూ ఉంటారు. వయసు కనపడనీయకుండా ఉండటంకోసం యాంటీ ఏజింగ్ క్రీములు, సీరమ్ లు వాడుతూ ఉంటారు. అయితే అవేవీ అవసరం లేకుండానే యాంటీ ఏజింగ్ ఫ్రూట్స్ ఆహారంలో భాగంగా చేసుకుంటే యవ్వనంగా, నిత్యనూతనంగా కనబడతారని, వయసు అసలు గుర్తుపట్టలేనంతగా యంగ్ గా మారతారని చెబుతున్నారు.

వయసు కనబడనివ్వకుండా, అందాన్ని ఇనుమడింపజేసే ఆ పండ్లు ఏమిటో తెలుసుకుందాం. ఆరోగ్యాన్ని మరియు ఆరోగ్యకరమైన చర్మాన్ని కాపాడుకోవడానికి ఆహారంతోపాటు జీవనశైలి ముఖ్యమైన పాత్రను పోషిస్తుంది. జీవనశైలిలో మార్పులతో పాటు ఆహారంలో కొన్ని యాంటీ ఏజింగ్ ఫ్రూట్స్ ను చేర్చుకుంటే యవ్వనంగా కనిపిస్తారు.


ఇక అటువంటి పండ్లలో విటమిన్ సి పుష్కలంగా ఉన్న నారింజ పండు ఒకటి. దీనిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు మన చర్మ సంరక్షణ చేసి, చర్మం ముడతలు రాకుండా కాపాడతాయి. ఏజింగ్ సమస్యలు లేకుండా చేస్తాయి. వృద్ధాప్యాన్ని మరియు అనేక వ్యాధులను నిరోధించే ఫ్రీ రాడికల్స్ తో ఇవి పోరాడతాయి.

ఇక మన శరీరంలో కొలాజిన్ ఉత్పత్తిని పెంచి, శరీరాన్ని ముడతలు లేకుండా చేసి, యవ్వనంగా వుంచటంలో పుచ్చకాయలు దోహదం చేస్తాయి. పుచ్చకాయలు శరీరాన్ని హైడ్రేట్ గా కూడా ఉంచుతాయి . ద్రాక్ష పళ్లలో యాంటీ ఏజింగ్ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి చర్మ కణాలు దెబ్బతినకుండా కాపాడతాయి. చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి దోహదం చేస్తాయి.

బొప్పాయి ఆరోగ్యానికే కాదు చర్మానికి ఎంతో మేలు చేస్తుంది . చర్మాన్ని హైడ్రేట్ గా ఉంచుతుంది . చర్మ కణాలు డ్యామేజ్ కాకుండా బొప్పాయి కాపాడుతుంది. బొప్పాయి కూడా ఏజింగ్ లక్షణాలను బయటకు రాకుండా చేస్తుంది. కివీ పండ్లు చర్మాన్ని మృదువుగా మెరుస్తూ ఉండేలా చేస్తాయి.

కివీ పండ్లలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు విటమిన్ సి మరియు విటమిన్ ఈ చర్మ సౌందర్యాన్ని పెంచడానికి పనిచేస్తాయి. అవకాడోలో విటమిన్లు ఆరోగ్యకరమైన కొవ్వుల తో పాటు యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. వీటిని తినడం వల్ల ఆరోగ్యంగా ఉండడమే కాకుండా, చర్మం కూడా ఆరోగ్యంగా మారుతుంది. యాంటీఏజింగ్ బెనిఫిట్స్ ఇందులో ఉంటాయి.

# మీరు మీ ఒడిలో ల్యాప్‌టాప్ పెట్టుకుని పని చేస్తున్నారా..?



ఈ పద్ధతి సౌకర్యవంతంగా అనిపించినా.. ఆరోగ్యానికి హానికరం అంటున్నారు నిపుణులు. ఇలా ఇష్టం వచ్చిన విధంగా కూర్చొని గంటల తరబడి లాప్ టాప్ వాడటం వలన అనేక ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని హెచ్చరిస్తున్నారు. అందువల్ల ల్యాప్ ట్యాప్ వాడేవారు కొన్ని జాగ్రత్తలను పాటించటం ముఖ్యం.

ఈ రోజుల్లో చిన్నా పెద్దా అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ లాప్ ట్యాప్ వాడుతున్నారు. కరోనా అనంతరం వర్క్ ఫ్రం హెూమ్, క్లాస్ లు బాగా పెరిగిపోయాయి. దీంతో చిన్న పెద్దా అనే తేడా లేకుండా గంటల తరబడి లాప్ ట్యాప్ వాడవలసి వస్తుంది. ఇష్టం వచ్చిన విధంగా కూర్చొని లాప్ ట్యాప్ వాడే సౌలభ్యం ఉండటం వల్ల ప్రతిఒక్కరూ డెస్క్ టాప్ కంటే, లాప్ ట్యాప్ అంటే ఇష్టపడుతున్నారు. కోవిడ్ వచ్చిన తర్వాత, చాలా మంది ఇంటి నుండి పని చేయడం ప్రారంభించారు. చాలా కంపెనీలు తమ సిబ్బందిని ఇంటి నుండి పని చేయడానికి అనుమతిస్తూనే ఉన్నాయి. అలాగే, చాలా మంది ఉద్యోగులు ఇంటి నుండి పని చేయడానికి ఇష్టపడతారు. ఈ పద్ధతి సౌకర్యవంతంగా అనిపించినా.. ఆరోగ్యానికి హానికరం అంటున్నారు నిపుణులు. ఇలా ఇష్టం వచ్చిన విధంగా కూర్చొని గంటల తరబడి లాప్ టాప్ వాడటం వలన అనేక ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని హెచ్చరిస్తున్నారు.

ఆఫీసులో పని వాతావరణం ఇంట్లో పని శైలికి చాలా భిన్నంగా ఉంటుంది. కంపెనీ నిబంధనల ప్రకారం ఆఫీసుకు వెళ్లేవారు డ్రెస్సింగ్ స్టైల్‌ను తప్పనిసరిగా అనుసరించాల్సి ఉంటుంది. ఇంటి నుండి పని చేసే వ్యక్తులు వారికి నచ్చిన విధంగా ఉండవచ్చు. కొంతమంది కూర్చొని పని చేస్తే మరికొందరు మంచం మీద పడుకుని పని చేస్తారు. ఇలా చేయడం వల్ల వారికి కొన్ని వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది.

ఇంటి నుండి పని చేయడం వల్ల కలిగే నష్టాలు..


**బరువు పెరుగుట:** ఇంటి నుండి పని చేయడం వల్ల మీ శారీరక శ్రమ తగ్గుతుంది. మీరు బరువు పెరిగేలా చేస్తుంది. గంటల తరబడి మంచం మీద కూర్చొని పని చేస్తే నడుము చుట్టూ కొవ్వు పెరుగుతుంది.

**సోమరితనం:** మంచం మీద పనిచేయడం లేదా పడుకుని పని చేయడం మిమ్మల్ని సోమరిగా చేస్తుంది. ఇది మీ ఆరోగ్యానికి మంచిది కాదు.

**వెన్నునొప్పి:** మీరు మంచం మీద కూర్చుని ల్యాప్‌టాప్‌లో పని చేస్తే, మీ తుంటి, వెన్ను నొప్పి రావచ్చు. కాబట్టి వీలైనంత వరకు కుర్చీలో కూర్చుని పని చేయండి.

రోజంతా ల్యాప్‌టాప్‌ను ఒడిలో పెట్టుకొని పనిచేసేవారికి తొడ భాగంలో చర్మ సమస్యలు రావచ్చు. కొందరిలో ఇది చర్మ క్యాన్సర్‌కి దారి తీసే ప్రమాదం ఉంది. కనుక ఒడిలో పెట్టుకోవద్దు.

# జుట్టుకు ఆనియన్ సీరమ్ అప్లై చేస్తే.. దృఢమైన, షైనీ జుట్టు మీ సొంతం



ఆహార అలవాట్లు, జీవన శైలి, వాతావరణ మార్పుల వల్ల జుట్టుపై విపరీతమైన ప్రభావం పడుతుంది. తగిన పోషణ లేక జుట్టు చిట్లిపోవడం, రాలడం, పొడిబారడం, పెలుసుగా మారడం లాంటి సమస్యలు వస్తాయి. జుట్టు అందంగా, లావుగా, దృఢంగా ఉండాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటారు. కానీ అలా ఉండాలంటే కొన్ని చిట్కాలు తప్పకుండా పాటించాలన్న విషయాన్ని మర్చిపోతుంటారు.

జుట్టు పెరుగుదలకు ఉల్లిపాయ సీరం ఎలా పని చేస్తుందంటే.. ఉల్లిపాయ రసంలో ఉండే పోషకాలు జుట్టు పెరుగుదలను మెరుగుపరుస్తాయి. ఇందులో సల్ఫర్, యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు, మినరల్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి జుట్టు పెరుగుదలకు, జుట్టు ఆరోగ్యాన్ని మెరగుపరచడానికి సహాయ పడతాయి. ఆనియన్ సీరమ్ హెయిర్ ఫోలికల్స్ కు పోషణ అందిస్తుంది. జుట్టును బలోపేతం చేయడం, తలపై రక్త ప్రసరణను మెరుగుపరచడంలో సహాయపడుతుంది.

**1. జుట్టు రాలడాన్ని తగ్గిస్తుంది:** జుట్టు ఆరోగ్యంగా ఉండటానికి ముందు జుట్టు రాలకుండా ఉండాలి. మొదట చేయాల్సిన పని జుట్టు రాలడాన్ని తగ్గించడం. యాంటీ మైక్రోబయల్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలతో నిండిన ఉల్లిపాయ సీరమ్ ఇన్ఫెక్షన్లను దూరం చేస్తుంది. జుట్టు రాలడాన్ని తగ్గిస్తుంది. చుండ్రు లేదా స్కాల్ప్ ఇన్ఫెక్షన్ల వంటి సమస్యలను పరిష్కరించడానికి కూడా సహాయ పడుతుంది. ఇది జుట్టు మూలాలను బల పరుస్తుంది. జుట్టు రాలడాన్ని, చిట్లిపోవడాన్ని తగ్గిస్తుంది.


**2. జుట్టుకు మెరుపును అందిస్తుంది:** ఉల్లిపాయ సీరమ్ ను క్రమం తప్పకుండా ఉపయోగించడం వల్ల జుట్టు మెరుపును సంతరించుకుంటుంది. జుట్టు నునుపుగా, అందంగా తయారవుతుంది. ఆనియన్ సీరమ్ జుట్టు షాఫ్ట్ యొక్క ఆరోగ్యాన్ని మెరుగు పరచడంలో సహాయపడుతుంది. ఇది జుట్టును సున్నితంగా మారుస్తుంది.

**3. స్కాల్ప్ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది:** బిల్డింగ్ నిలబడటానికి పునాది ఎంత ముఖ్యమో.. జుట్టు ఆరోగ్యాన్ని స్కాల్ప్ అంత ముఖ్యం. ఆనియన్ సీరమ్ ను అప్లై చేసుకోవడం వల్ల స్కాల్ప్ ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఇందులో యాంటీ మైక్రోబయల్ లక్షణాలు ఉంటాయి. ఇది స్కాల్ప్ ను శుభ్రంగా, బ్యాక్టీరియా, ఫంగస్ లేకుండా ఉంచడంలో సహాయపడుతుంది. చుండ్రు, దురద వంటి సమస్యలను నివారిస్తుంది.

**4. జుట్టు పెరుగుదలలో సహాయపడుతుంది:** ఉల్లి పాయ సీరమ్‌లో సల్ఫర్ పుష్కలంగా ఉంటుంది. కొల్లాజెన్ ఉత్పత్తికి అవసరం - జుట్టు పెరుగు దలను ప్రేరేపించడానికి అవసరమైన ప్రొటీన్ ఇది. ఇది హెయిర్ ఫోలికల్స్ ను పోషిస్తుంది. స్కాల్ప్‌కు రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది.

ఆనియల్ సీరమ్ ఎలా తయారు చేసుకోవాలి: 1. ఉల్లిపాయ పొట్టు తీసేసి కట్ చేసుకోవాలి. 2. బ్లెండర్ లో వేసి పేస్ట్ లా తయారు చేసుకోవాలి. 3. కాటన్ క్లాత్ తీసుకుని అందులో ఉల్లిపాయ పేస్ట్ వేసి రసాన్ని వేరు చేసుకోవాలి. 4. ఆ రసంలో కొబ్బరి నూనె, ఆముదం, ఇతర నూనెలను కొన్ని చుక్కలు వేసుకోవాలి. 5. బాగా కలిపి వేరే డబ్బాలోకి తీసుకోవాలి. 6. మసాజ్ చేసుకుంటూ ఈ సీరమ్ ను జుట్టుకు అప్లై చేసుకోవాలి. 7. ఓ అరగంట తర్వాత నీటితో కడిగేసుకోవాలి. 8. ఉల్లిపాయ వాసన పోవడానికి తేలికపాటి షాంపూ వాడాలి.

# ఉదయం ఖాళీ కడుపుతో ఎండబెట్టిన నిమ్మతొక్కపొడిని తీసుకున్నట్లయితే ఈ వ్యాధులకు చెక్ పెట్టొచ్చు.



నిమ్మకాయ నుండి రసాన్ని పిండి, తొక్కను పక్కన పడేస్తాం. అలా చేస్తే మనం ఎన్నో పోషకవిలువలను పోగొట్టుకున్నట్లే. ఎందుకంటే నిమ్మతొక్కలోనూ బోలెడన్ని ఆరోగ్య ప్రయోజనాలున్నాయి.

మనం సాధారణంగా చేసేది మార్కెట్ నుండి నిమ్మకాయ తెచ్చాక ఫ్రిజ్ లో పెట్టడం, లేదంటే ఈ ఎండాకాలం దాహం తట్టుకోలేక రెండు ముక్కలుగా కోసి, గ్లాసులో రసం పిండుకుని తాగుతాం. అయితే కొన్ని వంటకాల్లో నిమ్మకాయ తప్పనిసరిగా అవసరం ఉంటుంది. నిమ్మరసం పిండుకుని తొక్కను పడేస్తుంటాం. అయితే మీకు తెలుసా, ఈ నిమ్మ పండు తొక్క నుండి కూడా, ఆరోగ్యానికి ఆశించే అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి.

**నిమ్మ తొక్క ఆరోగ్య ప్రయోజనాలు:**

ఈ నిమ్మకాయ తొక్కలో నిమ్మరసం కంటే ఎక్కువ విటమిన్ సి ఉంటుంది. అదనంగా, ఫ్లేవనాయిడ్ D-లిమోనెన్ కూడా ఈ పండు తొక్కలో సమృద్ధిగా ఉంటుంది, ఈ రెండు ముఖ్యమైన భాగాలు శరీరం రోగనిరోధక శక్తిని పెంచే శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లుగా పనిచేస్తాయి . దీని నుండి చాలా ఆరోగ్య ప్రయోజనాలను ఆశించవచ్చు.

**గుండె ఆరోగ్యం కోసం:**

ధూమపానం చేసేవారు, అధిక రక్తపోటుతో బాధపడేవారు, రక్తంలో చెడు కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉండటం, మధుమేహం, బరువు పెరగడం లేదా అధిక మానసిక ఒత్తిడికి లోనవడం, కొన్ని చెడు అలవాట్లను అలవర్చుకోవడం వల్ల గుండె సమస్యలు వస్తాయి. కానీ నిమ్మకాయ తొక్కలో ఉండే సహజమైన ఫ్లేవనాయిడ్ విటమిన్ సి, పెక్టిన్ రక్తంలోని చెడు కొలెస్ట్రాల్ కంటెంట్‌ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్ కంటెంట్‌ను పెంచడంలో సహాయపడతాయి. ఇది రక్తపోటును తగ్గిస్తుంది .గుండె సంబంధిత సమస్యలను నివారిస్తుంది.

**క్యాన్సర్ వంటి వ్యాధులతో పోరాడేందుకు:**

నిమ్మ తొక్కలో ఉండే ఫ్లేవనాయిడ్స్, విటమిన్ సి అనే రెండు శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలోని తెల్ల రక్త కణాల సంఖ్యను పెంచి, క్యాన్సర్ కారక కణాలను నాశనం చేస్తాయి. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, ప్రధానంగా నిమ్మ తొక్కలో ఉండే యాంటీఆక్సిడెంట్ మూలకాలు శరీరం నుండి విష వ్యర్థాలను తొలగిస్తాయి, వాపుకు కారణమయ్యే ఫ్రీ రాడికల్ ఎలిమెంట్స్‌తో పోరాడుతాయి. మహిళలకు కడుపు సంబంధిత రొమ్ము క్యాన్సర్ సమస్యలతో పోరాడుతాయి. కాబట్టి, దాని ప్రయోజనాలను పొందాలంటే, మీరు మీ రోజువారీ ఆహారంలో నిమ్మకాయను ఉపయోగించడం అలవాటు చేసుకోవాలి. కానీ నిమ్మతొక్క క్యాన్సర్‌కు శాశ్వత నివారణ కాదని తెలుసుకోండి.

**మధుమేహం నియంత్రణకు:**

ప్రధానంగా, నిమ్మ తొక్కలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది, పెక్టిన్ అని పిలువబడే ఫైబర్ కంటెంట్ బలమైన యాంటీఆక్సిడెంట్ లక్షణాలను పెంచుతుంది. ఇది తక్కువ తీపి సూచికను కలిగి ఉంటుంది. ఇవి శరీర బరువును తగ్గించడమే కాకుండా రక్తంలో అధిక చక్కెర స్థాయిలను నియంత్రించి మధుమేహ వ్యాధిని అదుపులో ఉంచుతాయి. నిమ్మ తొక్క మాత్రమే కాదు, నిమ్మరసం కూడా మధుమేహాన్ని అదుపులో ఉంచుతుందని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. చక్కెర లేకుండా నిమ్మరసం మధుమేహ రోగుల ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. దీనికి ప్రధాన కారణం నిమ్మకాయలో అధిక మొత్తంలో విటమిన్ సి ఉంటుంది. ఇది శరీరంలోని ఇన్సులిన్ స్థాయిలను తెలివిగా నిర్వహిస్తుంది. అలాగే ఇంతకు ముందు చెప్పినట్లుగా ఇందులో పుష్కలంగా ఉండే పెక్టిన్ అనే ఆరోగ్యకరమైన ఫైబర్ జీర్ణక్రియ ప్రక్రియను పెంచి రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుతుంది.

**నిమ్మ తొక్కను ఎలా ఉపయోగించాలి?**

నిమ్మకాయ నుండి రసాన్ని తీసిన తర్వాత దాని తొక్కను పారేయకుండా ఎండలో సరిగ్గా ఆరబెట్టి, ఆపై దానిని మెత్తగా, పొడిగా చేయాలి. అంతేకాదు రోజువారీ వంటల్లో కొద్దిగా నిమ్మతొక్కను తినడం అలవాటు చేసుకుంటే ఆరోగ్యానికి మంచిది. అంతే కాకుండా ఒక గ్లాస్ గోరువెచ్చని నీటిలో చిటికెడు ఈ పొడిని కలిపి తాగితే అనేక అనారోగ్య సమస్యలు దూరమవుతాయి.

# కిడ్నీ పేషెంట్స్ ఎలాంటి ఆహారం తినాలి?



కిడ్నీ సమస్యలతో బాధపడే వారికి ఎలాంటి ఆహారం అయితే మేలు చేస్తుంది.. ఎలాంటి ఆహారం తీసుకుంటే కిడ్నీల ఆరోగ్యం మరింత చెడిపోకుండా ఆరోగ్యంగా ఉంటారు.

**స్ట్రాబెర్రీస్** : స్ట్రాబెర్రీస్ కేవలం టేస్ట్ లోనే కాదు.. ఆరోగ్యానికి మేలు చేయడంలోనూ బ్రహ్మాండమైన ఆహార పదార్థం. స్ట్రాబెర్రీస్ పండ్లలో పొటాషియం తక్కువ మోతాదులో ఉండి, విటమిన్ సి, మాంగనీస్, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి.

**ఆలీవ్ ఆయిల్** : ఆలీవ్ ఆయిల్ ఆరోగ్యానికి మంచిది. ఇందులో సహజంగా ఉండే పాలిఫినాల్స్, ఓలిక్ యాసిడ్ పాటలో మంట తగ్గించేలా యాంటి ఇన్‌ఫ్లామేటరీగా పనిచేస్తాయి.

**రెడ్ గ్రేప్స్** : రెడ్ గ్రేప్స్‌లో ఫ్లేవనాయిడ్స్ రక్తం చిక్కపడకుండా, గడ్డ కట్టకుండా ఉంచి శరీరంలో రక్త ప్రసరణ మెరుగుపడేలా చేస్తాయి.

**ఫిష్** : ప్రొటీన్ ఫుడ్ తినాలని అనుకునే వారికి చేప మాంసం రైట్ ఛాయిస్. ఎందుకంటే చేపలో ప్రొటీన్స్ పుష్కలంగా ఉంటాయి. చేప మాంసం గుండెకు కూడా చాలా మంచిది. ఎందుకంటే చేప మాంసంలో గుండెకు మేలు చేసే ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి.

**వెల్లుల్లి** : వెల్లుల్లితో కేవలం అద్భుతమైన రుచి మాత్రమే కాదు.. ఒంట్లో కొలెస్ట్రాల్‌ని తగ్గించే గుణం కూడా ఉంటుంది. అంతేకాకుండా వెల్లుల్లి యాంటీ ఇన్‌ఫ్లమేటరీగానూ పనిచేయడం విశేషం.

**ఎగ్ వైట్** : కిడ్నీ సమస్యలతో బాధపడే వారు ప్రొటీన్ ఫుడ్ కోసం ఎగ్ వైట్ ఎంచుకోవచ్చు. ఎందుకంటే ఇందులో పొటాషియం తక్కువ మోతాదులో ఉండి ప్రొటీన్ ఎక్కువ మోతాదులో ఉంటుంది. అందుకే అప్పుడప్పుడు కేవలం ఎగ్ వైట్‌తో ఆమ్లెట్ కూడా ఎంజాయ్ చేయొచ్చు.

**బ్లూ బెర్రీస్** : బ్లూ బెర్రీస్ పండ్లలో పొటాషియం తక్కువగా ఉండి యాంటీ ఆక్సిడంట్స్ అధిక మోతాదులో ఉంటాయి. అంతేకాకుండా ఇది యాంటీ ఇన్‌ఫ్లమేటరీ ఫుడ్‌గానూ పనిచేస్తుంది.

**కాలీఫ్లవర్** : కాలీఫ్లవర్‌లో ఉండే విటమిన్ సి ఫోలేట్, ఫైబర్ మీ శరీరంలోని వ్యర్థాలను చేయిపెట్టి తీసేసినంత గొప్పగా పనిచేయగలవు. కాళీఫ్లవర్‌లో ఉన్న మరో గొప్పతనం ఏంటంటే.. దీనిని పచ్చిగానైనా తినొచ్చు లేదా ఉడకబెట్టుకుని తినడం లేదా సూప్ కూడా తాగొచ్చు.

**రెడ్ పెప్పర్స్** : ఎర్రటి మిరపకాయలు అంటే కేవలం కారం లాంటి కోసమే వంటల్లో యాడ్ చేసుకుంటారు అనే భావన ఉంది. కానీ ఇది కేవలం ఫ్లేవర్ కోసమే కాకుండా ఇందులోనూ పొటాషియం తక్కువ ఉండటంతో పాటు పోషక విలువలు కూడా ఉంటాయి. అయితే ఎక్కువ మోతాదులో తీసుకుంటే మళ్లీ ఇబ్బందులు తప్పవు.

**క్యాబేజ్** : క్యాబేజ్ నిండా నీటి శాతంతో పాటు అధిక మోతాదులో ఫైబర్, పోషక విలువలు దాగి ఉంటాయి. అంతేకాకుండా ఒంటికి మేలు చేసే ఫైటోకెమికల్స్ కూడా ఉంటాయి.

# షుగరు ఉన్నవారు ఇలాంటి స్వీట్లు తినండి



తీపిని ఆస్వాదించాలనుకునే డయాబెటిక్ రోగులుకొన్నిసార్లు చిన్న చిన్న పరిమాణంలో మిఠాయిలను తినవచ్చు. రక్తంలో చక్కెర నియంత్రణలో ఉన్నవారు మాత్రమే ఇది చేయాలి. చక్కెర నియంత్రణ లేని రోగులు స్వీట్ల జోలికి వెళ్లకూడదు. వారు తింటే షుగర్ లెవెల్స్ పెరుగుతాయి. మిఠాయిలు తినాలనిపించినప్పుడు రక్తంలో చక్కెర శాతం ఎంత ఉందో చెక్ చేసుకోవాలి.

షుగరు ఉన్నవారు స్వీట్లు తినే ముందు ఫైబర్ , ప్రొటీన్లు అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవాలి. ఆ తర్వాత కొవ్వు ,కార్బోహైడ్రేట్లు ఉన్న వాటిని తీసుకోవాలి. దీని తర్వాతే మిఠాయిలు తీసుకోవాలి. ఇలాంటి పద్ధతిని ఫాలో అవడంవల్ల షుగర్ మీద స్వీట్లు ఎక్కువ ప్రభావం చూపవు. తీపిని కూడా ఆస్వాదించగలుగుతారు. తీసుకున్న తీపి పదార్థాల పరిమాణం ఎక్కువగా ఉండకూడదు. లేదంటే మీకు హాని కలుగుతుంది.

ఎప్పుడూ ఖాళీ కడుపుతో స్వీట్లు తినకూడదు. షుగర్ లెవెల్ లో అకస్మాత్తుగా పెరగడానికి కారణం కావచ్చు. షుగర్ పేషెంట్లు టిఫిన్ చేసిన తర్వాత లేదంటే భోజనం చేసిన తర్వాతే తినాలి. దీనివల్ల రక్తంలో చెక్కెర శాతం అదుపులో ఉంటుంది. పొద్దున్నే స్వీట్స్ తినకూడదు. రాత్రివేళల్లో ఎక్కువ మంది ఫంక్షన్లకు వెళుతుంటారు. షుగరు ఉన్న వారు రాత్రిపూట స్వీట్లు తినకూడదు. దీనివల్ల నిద్రకు ఇబ్బంది కలగడమే కాకుండా రాత్రిపూట పదే పదే మూత్రానికి వెళ్లాల్సి వస్తుంది. తర్వాతరోజు వాంతి చేసుకునే అవకాశం ఉంది. అందుకే రాత్రిపూట మిఠాయిలు తీసుకోకుండా ఉండాలి. డయాబెటిక్ రోగులు పొడి స్వీట్లను మాత్రమే తినాలి. కూల్ డ్రింక్స్, తీపి రసాలకు దూరంగా ఉండాలి. ద్రవ పదార్థాలు రక్తంలో చక్కెర శాతాన్ని వేగంగా పెంచుతాయి. టైప్ 1 డయాబెటిస్, ఇన్సులిన్ తీసుకునే వారు ఎలాంటి స్వీట్లు తీసుకోకూడదు.

## గొంతిన ను సత్కరించిన కూటమి నాయకులు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** కూటమి అభ్యర్థులు కొణతాల రామకృష్ణ ఎంపీ అభ్యర్థి సి ఎమ్ రమేష్ విజయంలో కీలకపాత్ర పోషించిన సోమవారం గ్రామ సర్పంచ్ గొంతిన శ్రీనివాసరావు ని బుచ్చెయ్యపేట గ్రామ కూటమి నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. సందర్భంగా శ్రీనివాసరావుని శాలువా తో సత్కరించారు. కార్యక్రమం లో టిడిపి గ్రామ అధ్యక్షుడు తిర్రి చిరంజీవి గారు,తిర్రి రమణ నాగేశ్వరరావు,తిర్రి రామారావు,తిర్రి యుగంధర్, తిర్రి జగదీష్, జనసేన అధ్యక్షుడు కాశిందేవి వెంకటప్పారావు,నిమ్మదల రాజు,బుదిరెడ్డి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## గోవధ నిషేధ చట్టం

Telangana & AP Cows Laws:

ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ గోవధ నిషేధ & పశు సంరక్షణ చట్టం 1977

(The A.P. & T.S. Prohibition of Cow Slaughter and Animal Preservation Act)

ప్రకారం...

1) Section - 5 : ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ లో గోవులను , దూడలను (దూడలు మగవి అయినా , ఆడవి అయినా సరే) లిఎట్టి పరిస్థితులలో ఉద్దేశపూర్వకంగా చంపకూడదు.

2) Section - 6 : మిగిలిన పశువులను అంటే ఎద్దు, దున్న, గేదె మొదలైనవాటిని చంపాలంటే , లివాటి వయస్సు ఖచ్చితంగా 14 సంవత్సరాలు దాటి వుండాలి.

అలాగే వ్యవసాయం కి మరియు బ్రీడ్ డెవలప్మెంటకి పూర్తిగా నిరుపయోగంగా వున్నాయని, ప్రభుత్వము నియమించిన పశు వైద్యుడు సర్టిఫికేట్ ఇవ్వాలి.

3) Section - 8 : ప్రభుత్వ వైద్యుడి సర్టిఫికేట్ ఉన్నప్పటికీ, వాటిని లిప్రభుత్వ అనుమతి వున్న కబేళా (పశువధశాల)లలో మాత్రమేలి వధించాలి,

రోడ్డులపై, ఇండ్లల్లో, ఎక్కడ పడితే అక్కడ పశువులను వధించడం, మాంసాన్ని విక్రయించడం నేరము.

4) Section - 11లి : ఈ యొక్క యాక్ట్ కాగ్నిజబుల్ (Cognizable) నేరం కింద వస్తుంది

( CRPC 43 )

సిర్ పిసి 43 :-

ప్రకారం

ఎప్పుడైనా కాగ్నిజబుల్ (Cognizable) నేరం జరిగినప్పుడు, ఎవ్వరైనా ప్రైవేట్ పర్సన్ (Private Person) అనగా మనం, నేరం చేసిన వ్యక్తిని అరెస్ట్ చేసే హక్కు ఉంటుంది, కావున

గో వద అనేది కూడా కాగ్నిజబుల్ (Cognizable) నేరం కింద వస్తుంది, కావున గో వద చేసే రవాణా ని అడ్డుకొని అరెస్ట్ చేసే హక్కు ప్రతి ఒక్క ప్రైవెట్ పర్సన్ అనగా పౌరుడికి వుంది అనగా ఏ వ్యక్తి అయినా ఆపొచ్చు తర్వాత పోలీస్ వాళ్లకు అప్పగించాలి

( Animal Cruelty Act 1960 )

అనిమల్ క్రూయల్టీ యాక్ట్ 1960 :

1) Section - 11 : హింసిస్తూ, దెబ్బలు తాకుతూ, గాలి ఆడకుండా, రక్తం వచ్చేటట్టు కట్టేయడం, ఓవర్ లోడ్ చేస్తూ, నొప్పులతో ఇబ్బంది పెడుతూ తీసుకెళ్లడం నేరం

( A.P. & T.S. Motor Vehicle Rules 1989, Rule 253 Sub Rule (1), Clause (iii)

ఏ.పి & టి.ఎస్ మోటార్ వెహికల్ రూల్స్ 1989, రూల్ 253 సుబ్ రూల్(1) క్లాస్ (iii)

**పశువుల రవాణాకు**

**ప్రకారం నియమాలు:-**

1) a) ఒక లారీలో 06 కంటే ఎక్కువ పశువులను రవాణా చేయకూడదు.

b) ఈ 06 కూడా రవాణా చేస్తున్న సమయములో, పశు వైద్యుడి ధ్రువపత్రాన్ని కలిగి వుండాలి.

c) వాహనములో పశువులతోబాటు, వాటి బాగోగులు చూసుకునే వ్యక్తి (attedent) వుండాలి.

d) ప్రథమ చికిత్స పెట్టె (First Aid Box) వుండాలి.

e) మేత, నీరు వుండాలి.

f) మూసివేయబడి ఉన్న వాహనాలో (Closed Containers) పశువులను తరలించకూడదు.

( IPC 428 & IPC 429)

ఐపిసి 428 & ఐపిసి 429 ప్రకారం

1)పశు రవాణా సమయం లో ఏదైనా పశువు అనగా ఆవు లేదా ఎద్దు చనిపోతే ఈ సెక్షన్స్ కింద కేసు నమోదు చేయించాలి,

ఈ సెక్షన్స్ జోడించినచొ 2 లేదా 5 సంవత్సరాలు జైలు శిక్ష పడుతుంది, కావున తప్పకుండ ఈ సెక్షన్స్ వేసేటట్టు చూడాలి

అక్రమ గోవుల రవాణా వాహనాలు మనకు కనబడగానే వాటిని ఆపి 100 కి కాల్ చేసి, పోలీస్ వారికి తప్పనిసరిగా సమాచారాన్ని ఇవ్వాలి.

పోలీస్ వాళ్లు పట్టుకున్న గోవులను, సురక్షితంగా రిజిస్టర్ అయినా గోశాలకు తరలించాలి.

అక్రమ రవాణా చేస్తున్న వారి మీద, అమ్మినవారి మీద, కొన్నవారి మీద, శిక్ష పడేలా FIR కేసు వేయించాలి.

అందరు చదవండి - అందరికి పంపించండి

గో మాతలను రక్షించండి

**జై గోమాత**

## కూటమి ప్రభుత్వంతోనే జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ద్వారానే జర్నలిస్టుల సమస్యలు వేగవంతంగా పరిష్కారం అవుతాయని. జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు . అర్బన్ అధ్యక్షులు పి నారాయణలు అన్నారు. సోమవారం ఇక్కడ డైమండ్ పార్క్ సమీపంలో ఉన్న ఒక హెూటల్లో ఏపీ వర్కింగ్ జర్నలిస్టులు ఫెడరేషన్, ఏపీ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టు అసోసియేషన్ల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జర్నలిస్టుల పెండింగ్ సమస్యలపై కార్యవర్గ సభ్యులంతా చర్చించారు. అనంతరం గంట్ల శ్రీను బాబు, నారాయణలు మాట్లాడుతూ జర్నలిస్టుల ఇళ్ల కళ చివరికి కలగానే మిగిలిపోయిందన్నారు. గతములో తెలుగుదేశం ప్రభుత్వం జర్నలిస్టులకు టిట్కో ఇల్లు కేటాయిస్తామని ప్రకటించిన వెంటనే అందుకు సంబంధించిన దరఖాస్తులను కూడా అప్పట్లోనే జర్నలిస్టులు జిల్లా పౌర సంబంధాలు శాఖ కార్యాలయాల్లో అందజేశారన్నారు. అయితే అవి కార్యరూపం దాల్చలేదని ఈ లోగా వైసిపి ప్రభుత్వం అధికారము లోకి రావడంతో వాటిని పట్టించుకోలేదన్నారు. ఐదేళ్లపాటు జర్నలిస్టులు సమస్యలను పట్టించుకోకుండా ఎన్నికలకు ముందు మూడు సెంట్లు స్థలాన్ని కేటాయిస్తామని వైసీపీ ప్రభుత్వం దరఖాస్తులు స్వీకరించారన్నారు. అయితే ఈ ప్రక్రియ కూడా నెరవేరలేదన్నారు. కాబట్టి ప్రస్తుత కూటమి ప్రభుత్వం తక్షణమే జర్నలిస్టుల అక్రిడేషన్ లతో సంబంధం లేకుండా అర్హులైన వారందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని వీరు కోరారు. తమ జాతీయ, రాష్ట్ర కార్యవర్గాలు త్వరలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు ఈ విషయాన్ని నివేదించడము జరుగుతుంది అన్నారు..వారికి జర్నలిస్ట్ ల సమస్యలు పై సంపూర్ణ అవగాహన ఉందన్నారు.గత ప్రభుత్వం మాదిరిగా కాకుండా అందరికీ అక్రిడేషన్లు మంజూరు చెయ్యాలి అని, అన్ని కమిటీ లు వెంటనే ఏర్పాటు చేయాలనీ కోరడము జరుగుతుంది అన్నారు.

13 న అర్బన్ యూనిట్ కార్యవర్గ ఎన్నికలు...బ్రాడ్ కాస్ట్ ఎన్నికలు మహాజనసభలతో పాటు రాష్ట్ర కార్యవర్గ సమావేశాలు త్వరలో ఇక్కడే నిర్వహించేందుకు. ప్రణాళికలు సిద్ధం చేసుకున్నట్లు చెప్పారు.

సమావేశంలో జాతీయ కార్యవర్గ సభ్యులు జి శ్రీనివాసరావు, APBJA విశాఖ జిల్లా అధ్యక్షులు ఇరోతి ఈశ్వరరావు, APWJF ఉపాధ్యక్షులు బి శివప్రసాద్, పితాని ప్రసాదరావు,ఎన్ రామకృష్ణ, APWJF నిర్వాహక కార్యదర్శి ఎ సాంబరావు, APWJF ప్రతినిధులు కె ఎస్ శర్మ, బి ఆనంద్, టి కృష్ణమూర్తి, పి నగేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## డ్రైవర్ ఆలి సేవలు ప్రశంసనీయం




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లా సమాచార పౌరసంబంధాల అధికారి కార్యాలయం లో ఎస్. కె. ఆలి డ్రైవర్ గా పదవీ విరమణ చేయు సందర్భంగా సన్మాన కార్యక్రమం కార్యాలయ సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కార్యాలయ అధికారి కె.ఇంద్రావతి మాట్లాడుతూ 1982 లో ఇరిగేషన్ శాఖ లో మెకానికల్ హెల్పర్ గా విధులలో జాయిన్ అయ్యి 1998 లో సమాచార శాఖలో క్లీనర్ గా విధులలో చేరి, 2004 లో డ్రైవర్ గా పదోన్నతి పొంది నేటికి 42 సంవత్సరాలు సర్వీసును విజయవంతంగా నిర్వహించి నేడు డ్రైవర్ గా పదవీ విరమణ చేస్తున్న ఆలీ ని అభినందించారు. కొవిడ్ సమయం లో ఆయన అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో లో కార్యాలయ ఏ.ఇ. ఎ.రామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ విసి ప్రసాద్ రెడ్డి నుండి మమ్మల్ని రక్షించండి

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రసాద్‌రెడ్డి మా బాధలను కనీసం పట్టించుకోకుండా, నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో మేమంతా లక్షలాది రూపాయాలు నష్టపోయామని, తమను కూటమి ప్రభుత్వం ఆదుకోవాలని అభ్యుదయ గ్రామీణ డ్వాక్రా రాష్ట్ర కమిటీ నాయకురాలు కె, దేవకీదేవి డిమాండ్ చేశారు. ఆదివారం ఏయూలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ కరోనాకు ముందు ఏయూ గ్రౌండ్స్‌లో డ్వాక్రా బజార్ ఏర్పాటు చేసేకునేందుకు అప్పటి వైసీపీ నేతలను కలసి అనుమతులు తీసుకోవడంతో పాటు ఎనిమిది లక్షల రూపాయాలు వెచ్చించి ఆయా స్థలాన్ని చదును చేసుకుని స్టాల్స్ ఏర్పాటు చేశామని, ఆ తర్వాత కరోనా రావడంతో మేమంతా తీవ్రంగా నష్టపోయామన్నారు..

ఇదే సమయంలో స్టాల్స్‌లోని 50లక్షల రూపాయాల విలువైన సామాగ్రిని వీసీ ప్రసాద్‌రెడ్డి అండతో కొంత మంది వాటిని తరలించుకుపోయారని, ఇప్పుడు అడుగుతుంటే కనీసం ఆయా విషయంపై సమాధానం చెప్పకపోవడమే కాకుండా, కనీసం వీసీప్రసాదరెడ్డి మమ్మల్ని కనీసం కలవనీయకుండా చేశారని ఆరోపించారు.



మమ్మల్ని చిన్న చూపు చూసి దగ్గరకు రానియ్యలేదని ఇప్పటికైనా మాకు జరిగిన అన్యాయంపై న్యాయం చేయడంతో పాటు, ఆయా 50లక్షల విలువైన సామాగ్రి తిరిగి అప్పగించాలని బాధితులంతా ప్రభుత్వాన్ని కోరుతున్నారు. కార్యక్రమంలో భారీగా సంఘం సభ్యులు పాల్గొన్నారు,

## భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు పునరుద్ధరిస్తాం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డు ఫైలు పైనే తన తొలి సంతకం చేస్తానని, భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ భవననిర్మాణ కార్మికసంఘం ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడాల రమణ బృందం శనివారం రాష్ట్ర కార్మిక శాఖామాత్యులు వాసంశెట్టి సుభాష్ ను రామచంద్రపురం లో కలసి సమస్యల పరిష్కారం కోరుతూ వినతిపత్రం అందచేసింది.

దానికి మంత్రి సుభాష్ సానుకూలంగా స్పందించి తమ ప్రభుత్వం కార్మికుల సంక్షేమానికి కట్టుబడి కృషి చేస్తుందని హామీ ఇచ్చారు.

ఆంధ్రప్రదేశ్ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డును క్రియాశీలం చేసి సభ్యుల పెండింగు క్లైయిములను పరిష్కరించి నిధులను మంజూరు చేయాలని , యాభై సంవత్సరాలు నిండిన భవన నిర్మాణ కార్మికులకు పెన్షన్ సదుపాయం కల్పించాలని మంత్రికి అందచేసిన వినతిపత్రంలో కోరారు.

మంత్రి సుభాష్ స్పందిస్తూ తన మొదటి సంతకం సంక్షేమబోర్డు ఫైలు పైనే పెడతానని హామీ ఇచ్చారు.

యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడాల రమణ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం 2009 లో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, 2019 సంవత్సరం వరకు క్లైయిములకు నిధులు మంజూరు చేసేవారని, 2019 తర్వాత గత ప్రభుత్వం నిధులను నిలిపివేసి , జిఓ నెంబర్ 17 ను తెచ్చి కార్మికులకు అన్యాయం చేసిందని వివరించారు.

సభ్యత్వం చెల్లించి అర్హత పొందిన కార్మికులకు గతంలో వెల్ఫేర్ బోర్డు ద్వారా పలు ఆర్థిక సహాయాలు అందేవని, జగన్ ప్రభుత్వం వాటిని నిలిపి వేసిందని వారు మంత్రికి వివరించారు.

ప్రైవేటు భవన నిర్మాతల నుండి, ప్రభుత్వ నిర్మాణాలు చేసిన కాంట్రాక్టర్ల నుండి సెస్సు వసూలు చేసి వెల్ఫేర్ బోర్డుకు జమ చేస్తారని, ఆ నిధుల నుండి కార్మికుల క్లైయిములు ఇస్తారని వారు పేర్కొన్నారు.

ఆంధ్ర ప్రదేశ్ విభజన జరిగిన నాటికి వెల్ఫేర్ బోర్డులో సుమారు 22 లక్షల మంది కార్మికులు సభ్యత్వం కలిగి వున్నారని. బోర్డులో నిల్వ ఉన్న వేల కోట్ల రూపాయల నిధులను గత రాష్ట్ర ప్రభుత్వం తమ ఇతర పథకాలకు దారి మళ్లించడంతో రాష్ట్రంలో దాదాపు 42 వేల క్లైయిములు పెండింగులో ఉండి పోయాయని , వెల్ఫేర్ బోర్డులో కొత్త సభ్యుల నమోదును ప్రభుత్వం నిలిపి వేయడంతో రాష్ట్రంలో భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న మరో ముప్పై లక్షలమంది కార్మికులు బోర్డులో చేరలేని పరిస్థితి ఏర్పడిందని మంత్రికి యూనియన్ నాయకులు వివరించారు.

కార్మికులకు అన్యాయం చేసిన ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపడం జరిగిందని, ఇప్పుడు నూతనంగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా వెల్ఫేర్ బోర్డును పునరుద్ధరించాలని , పెండింగు క్లైయిములను పరిష్కరించాలని , గత ప్రభుత్వం దారి మళ్ళించిన నిధులను తిరిగి బోర్డుకు జమ చేయాలని , ఉచిత ఇసుక పాలసీ తీసుకువచ్చి కార్మికులను ఆదుకోవాలని వారు మంత్రిని కోరారు.

మంత్రి సుభాష్ స్పందిస్తూ తమ కూటమి అధికారంలోకి రావడంలో భవన నిర్మాణ కార్మికులు కీలక పాత్ర పోషించారని, వారికి పూర్తిగా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

## పౌరాణిక నాటకాలకు చేయూత అవ్వండి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రతి ఒక్కరూ పౌరాణిక నాటకాలకు చేయూత కావాలని కళాభారతి అధ్యక్షులు, ఎస్ ఆర్ కె ఇన్ఫ్రా ప్రాజెక్టు చైర్మన్ ఎం.ఎస్.ఎన్. రాజు ఆకాంక్షించారు. శ్రీ భానోదయ నాట్యమండలి ( సురభి) హైదరాబాద్ సభ్యులు సురభి 140వ వార్షికోత్సవం సందర్భంగా విశాఖపట్నం కళాభారతి పద్మశ్రీ సురభి బాబ్జి గారి కళా ప్రాంగణంలో భక్త ప్రహ్లాద నాటకం ప్రదర్శించారు.రంగశాయి నాటక సంఘం బాదంగీర్ సాయి కళాభారతి యాజమాన్యం సహకారంతో రంగసాయి మీడియా ఏర్పాటు చేసిన రెండవ రోజు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎం ఎస్ ఎన్ రాజు మాట్లాడుతూ రేపటి తరానికి మన సంస్కృతిని అందివ్వాలన్నారు.

బాదంగీర్ సాయి అందిస్తున్న కళా దీప్తిని కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. భాదంగీర్ సాయి మాట్లాడుతూ ప్రేక్షకులు, పోషకులు, ప్రోత్సాహకులే రాజ పోషకులు గా నాటక రంగం మనుగడ సాగించాలని ఆశించారు.

ప్రత్యేక అతిథులుగా కళాభారతి కార్యదర్శి రాంబాబు, ట్రస్టీలు మల్లికా మనోజ్, రామ్గోపాల్, ఆంధ్రాబ్యాంక్ రిటైర్డ్ ఏజీ ఎం డి. నాగ రాజా రావు, ఆంధ్రా బ్యాంక్ రిటైర్డ్ మేనేజర్ ఎం.వీ. సుబ్రమణ్యం, సినీ దర్శకులు అకిరి సురేష్, రంగస్థల నటులు వర్రే నాంఛారయ్య, సినీ రచయిత రవి బ్రహ్మ, రిటైర్డ్ ఏడిజే డాక్టర్ పీజే సుధాకర్, నటులు నిర్మాత డాక్టర్ హరగోపాల్ తదితరులు హాజరయ్యారు.

నాటక కథాంశం

హిరణ్యకశ్యప అనే రాక్షస రాజు తన సోదరుడు హిరణ్యాక్షుడిని చంపిన విష్ణువును చంపాలని అనుకుంటాడు.

హిరణ్య కశ్యపుడు బ్రహ్మదేవుడి నుండి భిన్నమైన వరం పొందాడు. అతను పగలు లేదా రాత్రి కాదు, భూమిపై లేదా నీటిలో లేదా గాలిలో ఏ ఆయుధంతో, ఏ మానవుడు లేదా జంతువుచే చంపబడడు. అటువంటి శక్తివంతమైన వరం సహాయంతో, అతను స్వర్గానికి చెందిన దేవేంద్రుడిని ఓడించి, అష్టదిక్పాలకులను (దిక్కుల ఎనిమిది మంది సంరక్షకులు) తన సేవకులుగా చేసి, తనను తాను దేవుడిగా ప్రచారం చేసుకున్నాడు.

నారద మహర్షి జోక్యంతో హిర్ణ్యకశ్యపుని కుమారుడు పూర్వజన్మ జ్ఞానము, విష్ణువు పట్ల భక్తితో జన్మించాడు. హిరణ్యకశ్యపుడు తన కుమారుడిని విష్ణువు భక్తికి దూరం చేయడానికి ప్రయత్నిస్తాడు.

హిరణ్యకశ్యపుడు తన కొడుకును ప్రేమతో మొదటగా ప్రయత్నిస్తాడు. అతను విఫలమైనప్పుడు, అతను భయంకరమైన శిక్షలతో ప్రయత్నిస్తాడు. ప్రహ్లాదుడిని కొండపై నుండి విసిరి, అగ్నిలోకి నెట్టారు, సముద్రాలలో విసిరివేయబడతారు, హింసాత్మక ఏనుగుల ముందు విసిరివేయబడతారు, వేలాడదీయబడతారు. విషపూరితం చేస్తారు. కానీ ప్రహ్లాదుడు విష్ణువు అనుగ్రహంతో అన్ని శిక్షల నుండి బయటపడుతూనే ఉన్నాడు. అనేక శిక్షల తర్వాత కూడా, ప్రహ్లాదుడు విష్ణువు పట్ల తన భక్తిని వదులుకోవడానికి నిరాకరించాడు.

ఒకరోజు, తన కుమారుడితో వాదనలతో అస్వస్థతకు గురై, హిరణ్యకశ్యపుడు తన కొడుకు ప్రహ్లాదుని ఎదుర్కొనేంత

ధైర్యం ఉంటే విష్ణువును చూపించమని అడుగుతాడు. శ్రీమహావిష్ణువు సర్వవ్యాపి కాబట్టి ఎక్కడైనా, ప్రతిచోటా కనిపిస్తాడని ప్రహ్లాదుడు భిన్నమైన పద్ధతిలో ఆధారపడతాడు. కోపోద్రిక్తుడైన హిరణ్యకశ్యపుడు ప్రహ్లాదుని తన స్వామిని ఒక స్తంభంలో చూపించమని బలవంతం చేసి, తన గదతో దానిని బద్దలు కొట్టాడు. విరిగిన స్తంభం నుండి, అద్భుతంగా, నరసింహావతార, మానవ-సింహం అవతారం బయటకు వస్తుంది. నరసింహుడు హిరణ్యకశ్యపుడిని ఎత్తుకుని, సూర్యాస్తమయం సమయంలో, రాజును తన ఒడిలో గుమ్మంపై ఉంచి, హిరణ్యకశ్యపుని కడుపులోకి తన గోళ్ళతో చంపాడు.

**పాత్రలూ... పాత్రధారులు**

హిరణ్యకస్యపుడు : మధుసూదన్ రావు, హిరణ్యశుడు : జయరాం, మహావిష్ణువు : హరిణి, మహాలక్ష్మి : వీణ, నారదుడు : భానూజ, లీలావతి : శ్రీదేవి, దేవేంద్రుడు : నాగబాబు, సచీదేవి : జ్యోతి, అష్టదిక్పాలకులు : యోగేష్, పూర్ణేశ్, సన్నీ, గోపి, గాంచలు ఇద్దరు, చండా మార్కుడు : జయరాం, కరాలుడు : మాధవ రావు, మొద్దు : వినోద్, రంభాదులు : ఉషా, సాయి, హాసిని, రవలి. శుక్రాచార్యుడు : భాను ప్రసాద్, ప్రహ్లాదుడు 1 : భవ్యన్ష్, ప్రహ్లాదుడు 2 : టెన్ని

ప్రహ్లాదుడు 3 : భానూజ, పాములొల్లు : హాసిని, వినోద్, రవలి, ఉషా,సాయి, ఉత్తరాంధ్ర కళాకారులు డేవిడ్ రాజు, శివజ్యోతి, కుమారి తదితర కళాకారులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు శ్రీ గౌరీ గ్రంథాలయం ఆసరా



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** సానుకూల ధృక్పదంతో పోటీపరీక్షలకు నిరుద్యోగులు సన్నద్ధం కావాలని డిప్యూటీ తహశీల్దార్ యలమంచిలి శ్రీరామూర్తి (బుజ్జి) పిలుపునిచ్చారు. శ్రీ గౌరీ గ్రంథాలయంలో ఉపాధ్యాయ స్టడీ సర్కిల్ సహకారంతో టెట్, డీఎస్సీ పరీక్షకు జరిగిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. పోటీ పరీక్షల మెటీరియల్ కోసం ఆన్‌లైన్‌లో వెబ్‌సైట్లను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. నిరుద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా తయారు చేయాలనే సంకల్పంతో శ్రీ గౌరీగ్రంధాలయం నిర్వహిస్తున్న పోటీ పరీక్షల శిక్షణా తరగతుల ద్వారా శాశ్వత ఉపాధి పొందవచ్చున్నారు. ఉపాధి పొందుతూ ప్రజలకు సేవ చేసే అవకాశం ప్రభుత్వ ఉద్యోగికే మాత్రమే దక్కుతుందన్నారు. విద్యార్థులు తమకు కావాల్సిన పుస్తకాలను ఆన్‌ల్కెన్‌లో వెతకడానికి అమెజాన్ యూజ్డ్ బుక్ స్టోర్స్, బకెట్ బోల్ట్, యువర్ బుక్ స్టాల్, యో బుక్స్, సెల్ బ్కె బుక్, ఆల్ బుక్స్ ఆన్‌లైన్, బుక్ అడ్డా, మై కాలేజ్ అడ్డా, బుక్స్ నెటవర్క్, స్టూడెంట్ డెస్క్, శ్వాప్ ద బుక్, బుక్ మై బుక్, బుక్ సెల్ బై, కితాబి వంటి వెబ్ సైట్లను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని శ్రీరామమూర్తి అన్నారు. పుస్తక పఠనం ద్వారా జీవిత లక్ష్యాన్ని అలవోకగా సాధించవచ్చన్నారు. తెలుగు, ఆంగ్ల దినపత్రికలను తప్పనిసరిగా చదవాలని, ఫలితంగా కొత్త విషయాలతోపాటు మన చుట్టూ జరిగే విషయాలు తెలుస్తాయన్నారు. పత్రికలు చదవడం వల్ల సమాజంలో జరుగుతున్న వివిధ పరిణామాలపై అవగాహన ఏర్పడుతుందని చెప్పారు. పోటీ పరీక్షలకు సన్నద్ధం కావాలంటే పుస్తకాలు కావాలిఇలాంటి స్థితిలో నిరుద్యోగులకు శ్రీ గౌరీ గ్రంథాలయం ఆసరాగా నిలవడం అభినందనీయమన్నారు. సదస్సులో రాష్ట్ర స్థాయి ఛత్రోపాధ్యాయులు వి.అప్పల నాయుడు, ఎ.దుర్గాప్రసాద్, వి.ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ ఆశయం, గమ్యం, లక్ష్య సాధన కోసం కృషి చేస్తే విజయం ఖాయమన్నారు. టెట్, డీఎస్సీ పరీక్ష సిలబస్ కరెంట్ అఫైర్స్, సైకాలజీ, మెథడాలజీ, ఇంగ్లీష్ అంశాలపై వారు మాట్లాడారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహశీల్దార్ శ్రీరామూర్తి ఛత్రోపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో శ్రీ గౌరీ గ్రంధాలయ కార్యదర్శి కాండ్రేగుల వెంకటరమణ, అధ్యక్షుడు డి.నూకఅప్పారావు, ప్రోగ్రాం కన్వీనర్ మళ్ల బాపునాయుడు, సభ్యులు కర్రి గంగాధర్, బొడ్డేడ జగ్గఅప్పారావు, కాండ్రేగుల అప్పారావు (కెప్టెన్) తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పెంపుపై హర్షం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** గత ఎన్నికల ప్రచారం సందర్భంగా ఇచ్చినటువంటి హామీలు భాగంగా దివ్యాంగులకు వృద్ధులకు ఒంటరి మహిళలకు ఇచ్చిన హామీ మేరకు మొదటి నెలలోనే దివ్యాంగులకు 6000 10000 మరియు 15 వేల రూపాయలు పెంచటాన్ని హర్షం వ్యక్తం చేశారు డాక్టర్ అర్జునుడు అధ్యక్షుడు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అసిస్టెంట్ ప్రొఫెసర్ కాంట్రాక్ట్ అసోసియేషన్. ఈ కార్యక్రమము ఆంధ్ర యూనివర్సిటీ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఎస్ కృష్ణ లైబ్రరీ వద్ద కేక్ కట్ చేసి అభినందనలు రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి మరియు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారికి అభినందన లు డాక్టర్ సురేష్ మీనన్ అధ్యక్షుడు డిజేబుల్ రైట్స్ ఫారం అభినందనలు తెలియజేశారు. అదే రకంగా ఆంధ్రప్రదేశ్లో వైస్ ఛాన్సలర్ల రాజీనామా ను రాష్ట్ర గవర్నర్ ఆమోదం తెలియజేయాలని అదే రకంగా రాష్ట్రంలో ఏయూలో జరిగిన అవకతవకలపై న్యాయ విచారణ జరిపించాలి అని, అన్ని విశ్వవిద్యాలయంలో కూడా అన్యాయ అక్రమాలపై న్యాయ విచారణకు ఆదేశించాలని ఈ సందర్భంగా ఆంధ్ర యూనివర్సిటీ పరిరక్షణ సమితి సభ్యులు కోరారు. దివ్యాంగులకు ఎన్డీఏ ప్రభుత్వం బంగారు బాట ఏర్పాటు చేసిందని డాక్టర్ హరీష్ ప్రభుత్వానికీ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మురళి డాక్టర్ ఆవుల రమేష్ డాక్టర్ దాస్ డాక్టర్ శిరీష్ డాక్టర్ సూరి మరియు విద్యార్థులు పరిశోధకులు నిరుద్యోగులు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో ఉన్నారు.

# టైపిస్టు ప్రతిభా భారతి సేవలు ప్రశంసనీయం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సమాచార పౌర సంబంధాల శాఖలో పని చేసిన టైపిస్టు జి. ప్రతిభా భారతి సేవలు ప్రశంసనీయమని ఆ శాఖ సంయుక్త సంచాలకులు వి. మణిరామ్ అన్నారు. అంకితభావంతో పని చేశారని, ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటూ విశిష్ట సేవలందించారని గుర్తు చేశారు. పని వేళలతో సంబంధం లేకుండా ఉదయం నుంచి రాత్రి వరకు సేవలందించారని, ఎన్నో ముఖ్య సంఘటనల్లో కీలకంగా వ్యవహరించారని పేర్కొన్నారు. ఉన్నతాధికారులకు అన్నివిధాలుగా సహాయ, సహకారాలందిస్తూ మంచి పనితీరు కనబరిచారని అన్నారు. ఇటు అధికారులతో, అటు పాత్రికేయులతో సత్సంబంధాలు కొనసాగించారని, అందిరికీ తలలో నాలుకలా వ్యవహరించారని కొనియాడారు. సమాచార పౌర సంబంధాల శాఖలో 28 సంవత్సరాల పాటు సేవలిందించి ఆదివారం పదవీ విరమణ పొందిన సందర్భంగా స్థానిక సమాచార పౌర సంబంధాల కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు సభ నిర్వహించారు. జోన్ -1లో పని చేస్తున్న ఉన్నతాధికారులు, కింది స్థాయి సిబ్బంది కార్యక్రమానికి హాజరై ప్రతిభా భారతి అందించిన సేవలను కొనియాడారు. అనంతరం దుశ్శాలువాలు, పుష్పగుచ్చాలు అందజేసి సత్కరించారు. జ్ఞాపికలు బహుకరించారు.

**డ్రైవర్ అలీకి సత్కారం**

విశాఖపట్టణం సమాచార పౌర సంబంధాల కార్యాలయం, ఉప కార్యనిర్వాహక సమాచార ఇంజనీరింగ్ కార్యాలయ పరిధిలో సుదీర్ఘ కాలం పని చేసి జిల్లాల పునర్విభజన సమయంలో అనకాపల్లి బదిలీపై వెళ్లిపోయిన డ్రైవర్ ఎస్.కె. అలీ 42 ఏళ్ల సేవల అనంతరం ఆదివారం పదవీ విరమణ చేశారు. గౌరవ సూచకంగా విశాఖపట్టణం సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో సత్కార కార్యక్రమం నిర్వహించారు. జోన్ -1లో పని చేస్తున్న ఉన్నతాధికారులు, సిబ్బంది కార్యక్రమంలో భాగస్వామ్యమై అలీని దుశ్శాలువాలు, పుష్పగుచ్ఛాలు అందజేసి సత్కరించారు. జ్ఞాపికలు బహుకరించారు. సమాచార శాఖలో ఆయన అందించిన సేవలను అధికారులు, సిబ్బంది కొనియాడారు.

కార్యక్రమంలో విజయనగరం సహాయ సంచాలకులు డి. రమేష్, విశాఖపట్టణం డీఐపీఆర్వో ఎస్.వి. రమణ, విశ్రాంత డిప్యూటీ డైరెక్టర్ ఎ. బాబ్జి, విశ్రాంత ఉప కార్యనిర్వాహక సమాచార ఇంజనీర్ పి. వెంకటప్పారావు, సహాయ కార్యనిర్వాహక సమాచార ఇంజనీర్ సీహెచ్. మల్లికార్జున రావు, సమాచార పౌర సంబంధాల శాఖ డివిజనల్ పీఆర్వోలు డి. నారాయణరావు, జి. రవికుమార్, సహాయ సమాచార ఇంజనీర్ సీహెచ్. బాలాజీ, ఏవీఎస్ కె. వెంకటరావు, పార్వతీపురం డివిజనల్ పీఆర్వో ఐ. శ్రీనివాసరావు, విశ్రాంత డివిజనల్ పీఆర్వో డి. సాయిబాబా, విశాఖపట్టణం ఆర్జేడీ, డీడీ, డీఐపీఆర్వో కార్యాలయాల సిబ్బంది, ఫొటో గ్రాఫర్లు, వీడియో గ్రాఫర్లు, జోన్-1 పరిధిలోని ఆయా జిల్లాల అధికారులు, సిబ్బంది, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## బంగ్లాదేశ్‌లోని ఛటోగ్రామ్‌కు చేరుకున్న ఐఎన్ఎస్ రణవీర్




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఈస్టర్న్ నేవల్ కమాండ్ ఆధ్వర్యంలోని ఈస్టర్న్ ఫ్లీట్‌కు చెందిన భారత నౌకాదళ నౌక రణవీర్ కార్యాచరణ విస్తరణలో భాగంగా 29 జూన్ 24న బంగ్లాదేశ్‌లోని చటోగ్రామ్‌కు చేరుకుంది. ఈ నౌకకు బంగ్లాదేశ్ నావికాదళం ఘనస్వాగతం పలికింది. బంగ్లాదేశ్ ప్రధాన మంత్రి శ్రీమతి షేక్ హసీనా 21-22 జూన్ 24 మధ్య భారతదేశంలో పర్యటించిన తర్వాత ఈ నౌక సందర్శన వస్తుంది. సందర్శన సమయంలో, భారతదేశం మరియు బంగ్లాదేశ్ నౌకాదళాల సిబ్బంది సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్ ఎక్స్ఛేంజ్, క్రాస్-డెక్ విజిట్‌లు, కమ్యూనిటీ ఔట్రీచ్ మరియు స్నేహపూర్వక స్పోర్ట్స్ ఫిక్చర్‌లతో సహా విస్తృతమైన వృత్తిపరమైన పరస్పర చర్యలలో పాల్గొంటారు. నౌకాదళాలు మరియు దేశాలు రెండూ. నౌకాశ్రయం దశ పూర్తయిన తర్వాత, బంగ్లాదేశ్ నౌకాదళానికి చెందిన నౌకలతో ఐఎన్ఎస్ రణవీర్ మారిటైమ్ పార్టనర్‌షిప్ వ్యాయామంలో పాల్గొంటుంది. ఈ పర్యటన దీర్ఘకాల స్నేహాన్ని, సహకారాన్ని మరింత బలోపేతం చేస్తుంది, అలాగే ఈ ప్రాంతంలోని అందరికీ భద్రత మరియు అభివృద్ధి (సాగర్)పై భారత ప్రభుత్వం దృష్టి సారించిన పరస్పర నిశ్చితార్థాలు మరియు కార్యకలాపాల శ్రేణి ద్వారా ఇరు దేశాల మధ్య బలమైన పరస్పర చర్య కూడా ఉంటుంది. ఐఎన్ఎస్ రణవీర్ అనేది రాజ్‌పుత్ క్లాస్ గైడెడ్ మిస్సైల్ డిస్ట్రాయర్, ఇది అత్యాధునిక ఆయుధాలు మరియు సెన్సార్‌లతో అప్‌గ్రేడ్ చేయబడింది, ఎక్కువ భాగం స్వదేశీవి కావడం వల్ల ఆత్మనిర్భర్తపై భారత నావికాదళం దృఢమైన దృష్టిని పునరుద్ఘాటిస్తుంది.

## పోలీసులకు నూతన చట్టాలపై ప్రత్యక్ష, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన కల్పించిన జిల్లా ఎస్పీ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** నూతనంగా ఏర్పాటు చేసిన భారతీయ న్యాయ సంహిత(బి ఎం ఎస్)2023, భారతీయ నాగరిక సురక్ష సంహిత(బి ఎన్ ఎస్ ఎస్)2023, భారతీయ సాక్ష్య అధినియం (బి ఎస్ ఏ)2023 చట్టరూపం దాల్చిన సంగతి తెలిసిందే, ఇవి ఐపీసీ, సీఆర్పీసీ మరియు ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ స్థానంలో అమల్లోకి రానున్నాయి..నూతన చట్టాలను భారత ప్రభుత్వం ప్రస్తుత సమాజానికి అనుగుణంగా మార్పులు చేసి, రూపొందించడం జరిగింది. ఈ నూతన చట్టాలపై జిల్లా పోలీస్ అధికారులు , సిబ్బందికి న్యాయ నిపుణులతో దఫదఫాలుగా ప్రత్య క్షంగా , వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఇప్ప టికే అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది..నూతన చట్టా లు రేపటి నుండి (జులై 1వ తేదీ) అమలులోకి రానున్న నేపథ్యంలో ఈ రోజు పోలీస్ అధికారులకు సిబ్బందికి పూర్తి అవగాహన తోపాటు ప్రజలకు వీటి గురించి అవగాహన కల్పించే విధంగా చర్యలు చేపట్టాలనే ఉద్దేశంతో ఎస్పీ కె.వి.మురళీకృష్ణ 10వ ఏ.డి.జె కోర్టు, అనకాపల్లి అడిష నల్ పి.పి వడ్డాది వెంకటరావు జిల్లా పోలీస్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అనకాపల్లి జిల్లా పోలీ సులకు నూతన చట్టాలును వివరించి, సందేహాలను నివృత్తి చేశారు.


ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మురళీ కృష్ణ మాట్లాడుతూ... రేపటినుండి నూతన చట్టాలు అమలు నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు కొత్త చట్టాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రతీ ఒక్కరూ పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని, కానిస్టేబుల్ నుండి అందరు అధికారులు చట్టాలను క్షుణ్ణంగా అధ్యయనం చెయ్యాలని, కేసుల దర్యాప్తు చట్ట పరిధిలో జరపాలని, భారతీయ నాగరిక సురక్ష సంహితలో పొందుపరచబడిన నియమాలను పాటిస్తూ, సాక్ష్యధారాలను సేకరించి దర్యాప్తు పూర్తి చేసినచో నిందితులకు శిక్షలు తప్పక పడతాయని, వీటిలో ఏమైనా అనుమానాలు లేదా సందేహాలు ఉంటే నేరుగా తనని సంప్రదించాలని జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి.విజయభాస్కర్, ఎస్.బి డీఎస్పీ బి.అప్పారావు, ఇన్స్పెక్టర్ లక్ష్మణ మూర్తి, ఎస్సైలు రఘువర్మ, రామారావు సబ్ డివిజన్ అధికారులు, సర్కిల్ ఇన్స్పెక్టర్ లు, ఎస్.హెచ్.ఓలు, ఎస్సైలు, ఏఎస్సైలు, హెచ్.సీలు మరియు పీసీలు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

## రమణమ్మ సేవలు మరువలేనివి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లా ఖజానా కార్యాలయంలో వై.రమణమ్మ ఆఫీసు సబార్డినేట్ గా పదవీ విరమణ చేసిన సందర్భంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు.. ఈ కార్యక్రమం లో జిల్లా ఖజానా అధికారి వి.ఎల్. సుభాషిణి మాట్లాడుతూ రమణమ్మ తన సర్వీసును విజయవంతంగా నిర్వహించి నేడు పదవీ విరమణ చేస్తున్నందున అభినందించి దుస్సాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏటిఓ పి.శంకర్, ట్రెజరీ సిబ్బంది పాల్గొన్నారు.

## బోయిగూడెంలో పెన్షన్ల పంపిణీ ప్రారంభించిన కొణతాల



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పెన్షన్లు పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ మాజీ శాసనసభ్యులుపీలా గోవింద సత్యనారాయణ పండగలా ప్రారంభించారు. ముందుగా పట్టణంలోని గవరపాలెంలో బోయిగూడెం నుండి పెన్షన్లు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏడు వేల రూపాయలు చొప్పున ఈనెల పెన్షన్ అందజేయడం జరిగిందన్నారు .ఆగస్టు ఒకటి నుండి ఎన్నికల హామీలో భాగంగా 4000 రూపాయలు నెలనెలా ఇంటికి తెచ్చి అందజేయడం జరుగుతుందన్నారు .ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రజలకు ఇచ్చిన హామీని అమలు చేయడం ప్రారంభమైందన్నారు .ఈ రాష్ట్రంలో సంక్షేమ రాజ్యం ఏర్పడిందన్నారు .ప్రతి ఒక్కరూ ఈ ప్రభుత్వానికి అండగా ఉండాలని వారు కోరారు ఈ కార్యక్రమం అనంతరం గవ రపాలెం పలు ప్రాంతాలతో పాటు తుమ్మపాల కొత్తూరు కసింకోట తాళ్లపాలెం బంగారయ్యపేట సుందరయ్యపేట వెంకుపాలెం శంకరం రేబాక గోపాలపురం తలవారివానిపాలెం మారేడుపూడి శిరసపల్లి కొప్పాకలో ఆయా గ్రామాల కార్యకర్తలు అభిమానులు నాయకులతో పాటు వాలంటీర్లు సచివాలయం సిబ్బంది బి ఎస్ ఎం కె జోగి నాయుడు మళ్ళ శ్రీను మారిశెట్టి భాస్కర్ రావు విల్లూరిహరికృష్ణ పీలా నాగ శ్రీను బిజెపి అప్పలరాజు బొద్దపు ప్రసాద్ శంకర్ల పద్మలత వాకాడ బాబు తాడి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అవ్వ తాతలకు పెన్షన్ పంపిణీ చేసిన తెలుగుదేశం నాయకులు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** తెలుగుదేశం పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం జులై 1 తేదీన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల ప్రకారం మాజీ శాసనమండలి సభ్యులు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వరరావు పట్టణ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ నారాయణరావు, పార్లమెంట్ కార్యదర్శి మల్ల గణేష్ ఆధ్వర్యంలో సంతోషిమాత కోవెల వీధి తదితర ప్రాంతాల్లో లబ్ధిదారులకు 7000 రూపాయలు ముఖ్యమంత్రి సందేశ కరపత్రం లబ్ధిదారులకు అందించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మల్ల రామకృష్ణ పీలా రమణారావు మల్ల జగదీష్ మద్దాల జగదీష్ బొడ్డేడ నూకరాజు కొణతాల త్రినాధ్ మల్ల మోహన్ మల్లా శివన్నారాయణ గోవిందా జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ స్థాయిలో ఆణిముత్యాలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** గ్రామీణ స్థాయిలో ఎంతో మంది ఆణిముత్యాలు ఉన్నారని అలాంటి వారిని వెలికి తీసేందుకు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఒక మంచి వేదికని రవాణా,యువజన,క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు వైజాగ్‌లోని డా. వైఎస్సార్ ఏసీఏ-వీడీసీఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ఆదివారం ఆంధ్ర ప్రీమియర్ లీగ్ (ఏపీఎల్) మూడవ సీజన్ అంగ రంగ వైభవంగా ప్రారంభమైంది ప్రారంభోత్సవ కార్యక్రమానికి క్రీడల శాఖ మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందలాది మంది ప్లేయర్లకు ఏపీఎల్ ఒక సువర్ణావకాశం అన్నారు ప్రభుత్వం క్రీడల కు ఎంతో ప్రాధాన్యత ఇస్తుం దన్నారు రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాల నుంచి యువతను ప్రోత్సహించాలనేదే ప్రభుత్వం ప్రధాన లక్ష్యం అన్నారు క్రీడాకారుల ను ప్రభుత్వ పరంగా ఆర్థికంగా ఆదుకోవడానికి సిద్ధంగా ఉన్నాం.

ఏసీఏ కార్యదర్శి ఎస్.ఆర్.గోపినాథ్ రెడ్డి మాట్లాడుతూ ఏపీఎల్ ద్వారా ఆంధ్ర క్రీడాకారులకు అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతి తీసుకురావడమే ఏసీఏ లక్ష్యం అన్నారు. ప్రతిభ కలిగి గుర్తింపులేని గ్రామీణ ప్రాంత క్రికెటర్ల కోసం రైజింగ్ స్టార్స్ పేరుతో ఒక చక్కటి వేదిక కల్పించి ఏసీఏ విడుదల చేసిన వేలం అర్హత జాబితాలో లేని దాదాపు 3 వేల మంది ఆటగాళ్లకు ట్రయల్స్ నిర్వ హించి ప్రతిభ చూపిన 21 మందికి ఏపీఎల్‌లో స్థానం కల్పించామన్నారు వీరిలో ఏడుగురిని ఫ్రాంచైజర్లు వేలం పాటలో కొనుగోలు చేసినట్లు వెల్లడించారు ఈ కార్యక్రమంలో ఏసీఏ ప్రెసిడెంట్ శరత్ చంద్రారెడ్డి,ఏపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ చైర్మన్ మాంఛో ఫెర్రర్, ఇన్‌చార్జి కలెక్టర్ కె.మయూర్ అశోక్ మాజీ ఎంపీ,బీసీసీఐ మాజీ ఉపా ధ్యక్షుడు గోకరాజు గంగరాజు, విశాఖపట్నం తూర్పు నియోజక వర్గం ఎమ్మెల్యే వెలగపూడి రామ కృష్ణ బాబు, విశాఖపట్నం ఎంపీ ఎం. భరత్, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్,జీవీఎంసీ మేయర్ జి. హరివెంకట కుమారి, విశాఖ పట్నం ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వరసిద్ధి వినాయక ఆలయ వార్షికోత్సవం



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): భీమిలి మండల శివారు గ్రామం రావాడా లో గల వరసిద్ధి వినాయక, లక్ష్మీ సరస్వతి ఆలయ 6 వ వార్షికోత్సవం సోమవారం ఘనం గా జరిగింది. ఆలయ ధర్మకర్త అవనాపు శ్రీనివాసరావు దంపతుల ఆధ్వర్యంలో లో జరిగిన కార్యక్రమం లో అర్చకులు ఉదయం అర్చనలు అభిషేకములు, పూజలు నిర్వహించారు, సమీప ప్రాంతాలనుండి వచ్చిన భక్తులు స్వామి, అమ్మవార్లను వారిని దర్శించుకొని తరించారు. వారికి అర్చకులు తీర్థ ప్రసాదాలను అందజేశారు. మధ్యాహ్నం ఆలయ ప్రాంగణం లో భారీ అన్నసమారాదాన కార్యక్రమం జరిగింది. కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ విశాఖ పార్లమెంటరీ శాఖ కార్యదర్శి పిట్ట సురేష్, నాయకులు తమ్మిన సూర్య ప్రకాష్,భీమవరపు ప్రకాష్, అడ్డగర్ల రవి,ఎర్నింటి సత్యనారాయణ, తణుకు శ్యామ్ అప్పలకొండ, రామారావు తదితరులు పాల్గొన్నారు.

# బాలల సంరక్షణ కేంద్ర పిల్లలకు ఏకరూప దుస్తులు వితరణ



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): భీమిలి మండలం తాళ్ళవలస లో గల బరోసా లిటిల్ హగ్స్ బాలల సంరక్షణ కేంద్రం లో గల పిల్లలకు సోమవారం ఏకరూప దుస్తులు అందజేసే కార్యక్రమం జరిగింది. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, భీమిలి జడ్పీటీసీ, పశుగణాభివృద్ధి సంస్థ జిల్లా అధ్యక్షులు గాడు వెంకటప్పడు జన్మదినం ను పురస్కరించుకొని కృష్ణంరాజుపేటకు చెందిన రాజుగారి కుకింగ్, అండ్ క్యాటరింగ్ నిర్వాహకులు తుపాకుల పైడి రాజు 10 వేల రూపాయిల విలువైన ఏకరూప దుస్తులను కొనుగోలు చేసి బాలలకు అందజేశారు. కార్యక్రమం లో సమాజ సేవకుడు వెంపాడ శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పండగలా మండలంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ



చింతపల్లి, (విశాఖ సమాచారమ్): మండలంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంను తెదేపా, జనసేన, బిజెపి నాయకులు పండుగల ఘనంగా ప్రారంభించారు. ఉదయం 6 గంటల నుంచి ఆయా సచివాలయాల పరిధిలో సచివాలయ సిబ్బందితో కలిసి నేరుగా లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పెరిగిన పింఛను సొమ్మును అందజేశారు. నేడు మండల వ్యాప్తంగా 9551 మందికి సుమారు రూ. 6.65 కోట్లతో పింఛన్ల పంపిణీ చేపట్టారు. మొత్తం 28 విభాగాలకు చెందిన లబ్దిదారులకు పెంచిన పింఛను అందజేస్తున్నారు. పెరిగిన పింఛను 4వేల రూపాయలతో పాటు గత మూడు నెలల సొమ్ము 3000 కలిపి మొత్తం 7వేల రూపాయలను ప్రభుత్వం పంపిణీ చేస్తోంది. వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, చేనేత, కల్లుగీత కార్మికులు, మత్స్య కారులు, కళాకారులు, డప్పు కళాకారులు, ట్రాన్స్‌జెండర్స్ వంటి వారికి ఇకపై 4వేల రూపాయల పింఛను అందనుంది. దివ్యాంగులకు రూ. 3వేల నుంచి ఒకేసారి 6 వేలు చేయగా, తీవ్ర అనారోగ్యంతో బాధపడేవారికి రూ. 5 వేలు నుంచి 15వేలు చేస్తూ నిర్ణయం చేశారు. పెండింగ్ బకాయిలు కలిపి 7వేల రూపాయల చొప్పున ఫించన్లు అందజేయడంపై లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. చింతపల్లి మేజర్ పంచాయతీలో మూడు సెక్టార్లకు గాను సుమారు 1008 మంది పింఛను లబ్ధిదారులకు ఎంపీడీవో వీర సాయిబాబు ఆధ్వర్యంలో ఆయా సెక్టార్లలో తెదేపా మండల అధ్యక్షుడు కిల్లో పూర్ణచంద్రరావు అధ్యక్షతన అరకు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి చల్లంగి జ్ఞానేశ్వరి, గ్రామ కమిటీ అధ్యక్షుడు రీమల ఆనంద్, బీసీ సెల్ అరకు పార్లమెంటు ఉపాధ్యక్షుడు నాగభూషణం, తెదేపా సీనియర్ నాయకుడు పి బేతాళుడు, జనసేన, బిజెపి నాయకులతో కలిసి పింఛను పంపిణీ చేయగా, సాయి నగర్ వీధిలో గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి కదుల్ల శ్రీనివాసరావు పింఛన్ పంపిణీ చేశారు. అలాగే తాజంగి పంచాయతీలో తెదేపా జనసేన నాయకులతో కలిసి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బోనంగి బాలయ్య పడాల్ పింఛన్ పంపిణీ చేపట్టారు. అదేవిధంగా కొత్తపాలెం పంచాయతీలో ఈవోపీఆర్డి డి శ్రీనివాస్, కార్యదర్శి రాజేష్ ఆధ్వర్యంలో చింతపల్లి జెడ్పిటిసి పోతురాజు బాలయ్య లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. మండలంలో పింఛన్ల పంపిణీ విజయవంతం కావడంతో మండల కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద ఎన్టీ రామారావు విగ్రహం ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు కూటమి నాయకులు పాలాభిషేకం చేశారు.

# ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం - ప్రజా సమస్యల పరిష్కార వేదిక



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): నూతన ప్రభుత్వ మార్గదర్శకాల అనుగుణంగా ప్రజా సమస్యలను త్వరితగతిన అర్జీదారులు సంతృప్తి చెందే విధంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టరు రవి పట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరు కార్యాలయ వీడియో సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికను జిల్లా కలెక్టరు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన అర్జీదారుల నుండి వివిధ సమస్యలపై అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమానికి తమ సమస్యలను విన్నవించుకొనేందుకు వచ్చిన అర్జీదారులు సంతృప్తి చెందేలా సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. అర్జిదారుల సమస్యలను జిల్లా కలెక్టరు సావధానంగా వింటూ వారి అర్జీలను సంబంధిత శాఖల అధికారులకు పరిష్కార నిమిత్తం పంపారు. నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో మొత్తం 136 ఫిర్యాదులు వచ్చాయన్నారు. అందులో రెవెన్యు (సిసిఎల్ఏ) సంబంధించి 82 ఫిర్యాదులు, సర్వే లాండ్స్ కు సంబంధించి 10 దరఖాస్తులు, పోలీసు శాఖకు సంబంధించి 9 దరఖాస్తులు, పంచాయతీరాజ్ శాఖకు సంబంధించి 4 ఫిర్యాదులు, ఇతర శాఖలకు సంబంధించి 31 ఫిర్యాదులు అందాయని తెలిపారు. వీటిని అర్జీదారులు సంతృప్తి చెందే విధంగా వాస్తవాలను పరిశీలించి పరిష్కారం చూపాలని అధికారులను జిల్లా కలెక్టరు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టరు జాహ్నవి, జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సామాజిక పింఛన్లు 7000 వేలు,దివ్యాంగులకు 6000 చొప్పున పంపిణీ చేసిన కూటమి నేతలు



పాడేరు, (విశాఖ సమాచారమ్): ఎన్నికల్లో ప్రకటించిన ప్రకారం సామాజిక పింఛన్లు మూడు వేల నుండి 4000 రూ కు అదేవిధంగా ప్రకటన ఇచ్చిన నాటి నుండి నేటి వరకు 3 నెలలు కు 3000 రూ కలిపి 7000 రూ దివ్యఅంగులకు మూడు వేల రూ నుండి 6000 రూ పంపిణీ చేసి 2024 ఎన్నికల వాగ్దానం నిలబెట్టుకున్న చంద్రబాబు,డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ప్రధాన మంత్రి నరేంద్రమోదీ కు ప్రజలు ఋణపడి ఉన్నారంటూ బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రవికుమార్ పెనుమాక అన్నారు,సోమవారం పాడేరు ఐటీడీఏ రేకుల కాలనీ లో పాడేరు సచివాలయ సర్వేర్ లకే బాలయ్య ఇంటిఇంటి పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో మాజీమంత్రి ఎమ్ మణికుమారి,బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ,రవికుమార్ పెనుమాక, టీడీపి రాష్ట్ర కార్యదర్శి కొట్టగుల్లి సుబ్బారావు పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా రవికుమార్ పెనుమాక మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయుడు నాయకత్వం లో రాష్ట్రానికి అమరావతి రాజధాని,పోలవరం నిర్మాణం తో పాటు సామాజిక పింఛన్లు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది అని అయన అన్నారు,రాష్ట్రంలో మెగా డీఎస్సి ప్రకటన చేసి నేడు టెట్ నోటిఫికేషన్ విడుదలైంది అని యువత కు ఉపాధి అవకాశాలు మెండుగా రానున్నాయి అని తెలిపారు,అదేవిధంగా ల్యాండ్ టైటిల్ యాక్టు రద్దు చేశారని నూటికి నూరు శాతం ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలను ప్రమాణ స్వీకారం చేసిన రోజే సంతకాలు చేసి రాష్ట్రంలో అభివృద్ధి కి పరుగులు పెట్టిస్తున్నారు అని చంద్రబాబు కు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు రవికుమార్ పెనుమాక అన్నారు ఈ కార్యక్రమంలో టీడీపీ మాజీ మండల అధ్యక్షుడు భవాని రాము, బీజేపీ మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షుడు పాపిటి రాజు,వి హెచ్ పి నేత వీర్రాజు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మనకీ బాత్ లో ఆరకు కాఫీ ప్రస్తావన

విజయవాడ, (పీఐబీ): తన రేడియో కార్యక్రమం 'మన్ కీ బాత్'లో ప్రధాని నరేంద్ర మోదీ దేశాన్ని ఉద్దేశించి చేసిన నెలవారీ ప్రసంగంలో ఆంధ్రప్రదేశ్ అరకు కాఫీ ప్రస్తావన వచ్చింది.

ప్రధాని నరేంద్ర మోదీ ఫిబ్రవరిలో తన చివరి ప్రసంగం చేసిన తర్వాత తాజాగా మరోసారి 'మన్ కీ బాత్' ద్వారా జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. ఎన్నికల ఫలితాలు వెలువడి, ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఈరోజు నేను మీ మధ్యకు, నా కుటుంబ సభ్యుల మధ్యకు వచ్చాను అని అన్నారు ప్రధాని నరేంద్ర మోదీ. వర్షాకాలం వచ్చిందంటే మనసు కూడా ఉల్లాసంగా వుంటుంది అంటూ ఆనందోత్సాహంతో అన్నారు ఆయన.

సార్వత్రిక ఎన్నికల కారణంగా 'మన్ కీ బాత్' రేడియో కార్యక్రమం కొన్ని నెలలపాటు నిలిపివేయడం జరిగింది. ఫిబ్రవరి నుండి ఇప్పటి వరకు, నెలలో చివరి ఆదివారం వచ్చినప్పుడల్లా, ప్రజలతో ఈ డైలాగ్‌ని చాలా మిస్ అయ్యానని, అయితే ఈ నెలల్లో ప్రజలు తనకు లక్షల సంఖ్యలో సందేశాలు పంపడం చూసి చాలా సంతోషించానని ప్రధాని అన్నారు.

ప్రపంచంలోనే అతిపెద్ద ఎన్నికలుగా పేర్కొన్న 2024 ఎన్నికల్లో 65 కోట్ల మంది ప్రజలు ఓట్లు వేసినందుకు, మన దేశ రాజ్యాంగం మరియు ప్రజాస్వామ్య వ్యవస్థలపై తమకున్న అచంచల విశ్వాసాన్ని పునరుద్ఘాటించినందుకు దేశప్రజలకు మోదీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

ఆంధ్రప్రదేశ్‌కు చెందిన అరకు కాఫీ గురించి ప్రధాన మంత్రి ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ, "భారతదేశానికి చెందిన చాలా ఉత్పత్తులకు ప్రపంచవ్యాప్తంగా చాలా డిమాండ్ ఉన్న విషయం మనకి తెలిసిందే. ఇలాంటివి మనకు తారసపడినప్పుడు చాలా గర్వంగా కూడా అనిపిస్తుంది. అయితే ఇలా భారతదేశ స్థానిక ఉత్పత్తి అయినప్పటికీ ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన ఉత్పత్తుల జాబితాలో అరకు కాఫీ కూడా ఒకటి.

ఆంధ్రప్రదేశ్‌లోని అల్లూరి సీతా రామరాజు జిల్లాలో అరకు కాఫీ అధిక పరిమాణంలో ఉత్పత్తి చేయడం జరుగుతుంది. ఇది గొప్ప రుచి మరియు సువాసనకు బాగా ప్రసిద్ధి చెందిందని ఆయన అన్నారు. దాదాపు 1.5 లక్షల గిరిజన కుటుంబాలు అరకు కాఫీ సాగుతో ముడిపడి ఉన్నాయి. రైతు సోదర సోదరీమణులను ఏకతాటి పైకి తెచ్చి అరకు కాఫీని పండించేలా ప్రోత్సహించడంలోబీ అరకు కాఫీని కొత్త శిఖరాలకు తీసుకెళ్లడంలో గిరిజన సహకార సంఘం చాలా ముఖ్యమైన పాత్ర పోషించింది. దీంతో కొండ దొర గిరిజన తెగకు లబ్ధి చేకూర్చడంతో ఈ రైతుల ఆదాయం కూడా బాగా పెరిగింది. ఆదాయంతో పాటు, వారు గౌరవప్రదమైన జీవితాన్ని కూడా పొందుతున్నారని ప్రధాని గమనించారు.

ప్రధాని తన పూర్వ అనుభవాన్ని గుర్తు చేసుకుంటూ, 'ఒకసారి విశాఖపట్నంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారితో కలిసి ఈ కాఫీని రుచి చూసే అవకాశం నాకు లభించిందని గుర్తు చేసుకున్నారు. ఇక దాని రుచి గురించి చెప్పాలంటే...! ఈ కాఫీ చాలా అద్భుతమైనది! అరకు కాఫీకి అనేక గ్లోబల్ అవార్డులు వచ్చాయి. ఢిల్లీలో జరిగిన జి-20 సమ్మిట్‌లో కూడా ఈ కాఫీ అదరగొట్టింది. అవకాశం దొరికినప్పుడల్లా అరకు కాఫీని ఆస్వాదించాలి.'

మన దేశంలో ఇటువంటి ప్రత్యేకమైన ఉత్పత్తులకు కొరత లేదని చెబుతూ, అటువంటి ఉత్పత్తులను myprod-uctsmyprideతో తప్పక షేర్ చేయండి. నేను రాబోయే 'మన్ కీ బాత్'లో కూడా ఈ అంశాన్ని టచ్ చేస్తాను, అని ప్రధానమంత్రి చెప్పారు.

నా ప్రియమైన దేశప్రజలారా, ఈ మన్ కీ బాత్ ఎపిసోడ్‌లో మీతో కనెక్ట్ అవ్వడం చాలా ఆనందంగా ఉంది. ఇప్పుడు ఈ సిరీస్ మునుపటిలానే మరోసారి కొనసాగుతుందంటూ ఆయన హామీ ఇచ్చారు.

# ప్రతి ఒక్కరూ రహదారి ప్రమాద బాధితులను కాపాడండి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రవాణా, క్రీడల మరియు యువజన శాఖల మంత్రివర్యులు శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

ప్రతి ఒక్కరూ రహదారి ప్రమాద బాధితులను కాపాడండి అని రవాణా ,క్రీడల మరియు శాఖల మంత్రివర్యులు శ్రీ యం.రాంప్రసాద్ రెడ్డి గారు తెలియజేశారు.

ఈ సందర్భంగా ఆదివారం ఎయిర్పోర్టు మీటింగ్ హాల్లో ఆయన మాట్లాడుతూ రహదారి ప్రమాద బాధితులను వెంటనే కాపాడాలని తెలియజేశారు, గుడ్ సమారిటన్ గైడ్ లైన్స్ కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిందని, రోడ్డు ప్రమాదాలు సంభవించినప్పుడు గాయపడిన వ్యక్తులను వెనువెంటనే సమీపంలో ఉన్న ఆసుపత్రికి చేరవేయడం ద్వారా వారి కర్తవ్యం పూర్తవుతుందని సుప్రీంకోర్టు తాజాగా ఆదేశాలు జారీ చేసింది. అలాగే హాస్పిటల్లో ప్రమాద బాధితులను చేర్పించిన వారిని, మిగతా వారిని ఎటువంటి ప్రశ్నలతో వేధించడం జరగదని, రోడ్డు ప్రమాదంలో ప్రాణనష్టాలను నివారించడానికి గాయాలు తీవ్రత నుంచి బయటపడేందుకు చేసే ప్రయత్నాల్లో భాగంగా ప్రతి ఒక్కరిని ప్రోత్సహించే దిశగా ప్రభుత్వం ప్రమాదం జరిగినపుడు వారిని ఆసుపత్రికి తీసుకువెళ్ళడానికి ముందుకు వచ్చే వారికి 5000/- పారితోషం అందించడం జరుగుతుందని, ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం గుడ్ సమా రిటన్ యొక్క ప్రదర్శన బోర్డులను (డిస్ప్లే బోర్డులను) విడుదల చేశారు.

ఈ కార్యక్రమంలో రీజనల్ జే టి సి డాక్టర్ వి సుందర్, డి టి సి డాక్టర్ జి సి రాజరత్నం, శ్రీకాకుళం డి.టి.సి ఏ చంద్ర శేఖర్ రెడ్డి , విజయనగరం డి.టి.సి మణి కుమార్, డి.టి.ఓ మన్యం యం శశి కుమార్, డి.టి.ఓ అల్లూరి సీత రామ రాజు లీలా ప్రసాద్, డి.టి.ఓ అనకాపల్లి జి. మనోహర్, ఆర్.టి.ఓ లు ఆర్ సి శ్రీనివాస్, వి. జయ ప్రకాష్, మోటారు వాహన తనిఖీ అధికార్లు, జి వి ఎం సి జిల్లా క్రీడాధికారి అప్పలరాజు మరియు ఇతర అధికార్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మారుమూల ప్రాంతాలలో పింఛన్ పండుగ



చింతపల్లి, (విశాఖ సమాచారమ్): సోమవారం చేపట్టిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమం మారుమూల గిరిజన ప్రాంతాల అవ్వా, తాతల ముఖాలలో ఆనందాన్ని నింపింది. మండలంలోని మారుమూల పంచాయతీలైన కుడుము సారి, తమ్మింగుల పంచాయతీలలో ఆయా సచివాలయాల సిబ్బందితో కలిసి జనసేన మండలాధ్యక్షుడు వంతల బుజ్జిబాబు ఆధ్వర్యంలో సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా బుజ్జిబాబు మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ పాలనలో సామాన్య పేద కుటుంబ వృదులు ఎంతో నష్ట పోయారని, రూ. 2300 నుంచి దశల వారీగా పెంచుతూ 3వేల రూపాయలు చేసినదానిని, నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 3వేల నుంచి 4వేల రూపాయలు వరకు పెంచడమే కాకుండా పెండింగ్ లో ఉన్న 3వేల రూపాయలతో కలిపి మొత్తం 7వేల రూపాయలను అందించిన ఘనత చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ లదే అని కొనియాడారు. మండలానికి 9551 మంది లబ్ధిదారులకు 6కోట్ల 65లక్షలు రూపాయలు నేడు పింఛన్ లబ్ధిదార్లకు ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. అలాగే బెన్నవరం పంచాయతీలో తెదేపా సర్పంచ్ బచ్చల సన్యాసమ్మ ఆధ్వర్యంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల ముందు మేనిఫెస్టోలో ఇచ్చిన మాటను నెరవేర్చుకున్న చంద్రబాబు నాయుడని, రాబోయే రోజుల్లో తెదేపాతో రాష్ట్రం మరింత అభివృద్ధి దిశగా ముందుకు వెళుతుందని, మేనిఫెస్టోలో పేర్కొన్న అన్ని పథకాలను ఆయన కచ్చితంగా అమలు చేసి తీరుతారని, సంపదను సృష్టించి పేదలకు పంచుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆయా గ్రామాలలో పింఛనుదారులు తెదేపా ప్రభుత్వంపై హర్షం వ్యక్తం చేస్తూ సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమాలలో జనసేన పార్టీ మండల కోఆర్డినేటర్ వంతల రాజు బాబు, మఠం శ్రీను, కొర్ర బుజ్జి బాబు, వంతల చిట్టి బాబు, టీడీపీ నాయకులు కొర్ర గిరి బాబు, పాంగి మోహన్, మరిగేల చంటిబాబు, గొల్లోరి శంకరవు, పలికి చిన్నారావు, జర్త రాజేంద్ర, బీజేపీ నాయకుడు ఉల్లి రామన్న, మర్రి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# పండుగ వాతావరణం లో పింఛన్లు పంపిణీ



చోడవరం, (విశాఖ సమాచారమ్): చోడవరం మండలం రాయపురాజుపేట గ్రామంలో పింఛన్లు దార్లకు ఎన్టీఆర్ భరోసా పేరుతో జూలై 1 వ తారీఖున ఉదయం 6 గంటల నుంచి ఇంటి వద్దనే పింఛన్ కార్యక్రమంలో లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది ప్రస్తుత నెల పించిని 4000 గత మూడు నెలలుగా పెంపు హామీ ఇచ్చిన 3000 కలిపి 7000 రూపాయలు చొప్పున 85% పింఛన్ లబ్ధిదారులకు పంపిణీ జరిగింది ఇచ్చిన మాట నిలబెట్టుకున్న చంద్రబాబు నాయుడు గారు ఎమ్మెల్యే రాజుగారు కూటమి చిత్రపటానికి పించిన్దారులు కార్యకర్తలు పాలాభిషేకం చేసి సంతోషం వ్యక్తం చేశారు

ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామనాయుడు మండల కార్యదర్శి గంగాధర్ పాలసోసైటి ప్రెసిడెంట్ రాజబాబు శ్రీనివాసరావు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# పెంచిన పెన్షన్స్ అందజేసిన ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ రాజు'



చోడవరం, (విశాఖ సమాచారమ్): చోడవరం నియోజకవర్గం పరిధిలోనీ గ్రామం రేవల్లో మొదటిసారిగా పింఛను రామాలయం వద్ద పెంచిన పింఛన్ల లబ్ధిదారులకు మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు ఇచ్చిన మాట ప్రకారం. వెయ్యి పెంచగా అయిన రూ. 4000, గత మూడు నెలల పెంపు రూ. 3000 కలిపి రూ. 7000 పింఛన్ ఎన్టీఆర్ భరోసా పేరుతో జూలై 1న ఇంటి వద్దకే పంపిణీ చేస్తాం. పింఛన్ లబ్ధిదారులకు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ రాజు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 5 అర్జీలు

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): భీమిలి జోనల్ కార్యాలయం లో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 5 దరఖాస్తులు అందాయి. జోనల్ కమిషనర్ ఛాంబర్ లో నిర్వహించిన కార్యక్రమం లో ప్రజలనుండి జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి అర్జీలు అందుకొన్నారు. వీటిలో ఇంజనీరింగ్ విభాగానికి 4,ప్రజారోగ్య విభాగం కు 1దరఖాస్తు వచ్చాయాని వాటిని సంబంధిత అధికారులకు పంపి సమస్యల పరిష్కారం కు కృషి చేస్తామని ఆమె అన్నారు.

# దివ్యాంగుల జీవితాల్లో వెలుగునింపిన ఎన్టీఆర్ భరోసా : వెలగపూడి



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** విశాఖ తూర్పు, 12వవార్డు,లో దివ్యాంగుల ఆధ్వర్యంలో, ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబుతో కలసి స్వర్గీయ నందమూరి తారక రామరావు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు, నారా చంద్రబాబు నాయుడు చిత్ర పటాలకు పాలభిచేకం చేశారు. ఈ కార్యక్రమంలో, ముందుగా, దివ్యాంగుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో, ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబుని, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, ఒమ్మి సన్యాసి రావుని, శాలువా పూల మాలలు వేసి సత్కరించారు. అనం తరం, ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడు చిత్రపటాలకు పాలభిచేకం చేశారు. మాయొక్క పెన్షన్, 3000 నుండి 6000, వృద్దులకు, వితంతువులకు, ఒంటరి మహిళకు,3000వేల నుండి, 4000, వేలు, పూర్తి బెడ్ రెస్ట్ వారికి, 15000, డయాలసిస్, గుండె జబ్బులవారికి, 10,000, ఎన్నికలలో హామీ ఇచ్చిన విధంగా, ఇప్పుడు అందజేస్తున్నా రని, కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమం లోవార్డు ఇంచార్జె, ఒమ్మి అప్పలరాజు, వార్డు అధ్యక్షులు, గాడిసత్యం, 9 వ వార్డు ఇంచార్జ్, బుడుమూరి గోవింద్, పార్ల మెంట్ పార్టీ, నాయకులు, ఒమ్మి పాలా రావు, ఏడువాక సన్యాసి రావు,జెనసేన నాయకులు దూళి రఘు, సూరరెడ్డి అప్పారావు రాగతి అచ్చుతారావు, మూగడా రాజారావు, పోతిన భరత్, అనుపల్లి ఈశ్వరరావు, నమ్మి గణేష్, రాపర్తి గణపతి, పాల పాల శ్రీను, సూరల బ్రహ్మం, దువ్వి సంతోష్ పరదేశీ ఆనంద్, వెంకటనాయుడు, గోపి, రామ కృష్ణ, విజయ, తిమోతి, ఇల్లా లక్ష్మి, రామా గారు,రాజు, నమ్మి గణేష్, వానపల్లి గణేష్, శంకర్, సమింగి నూకరాజు, కాయత గోవిందరావు, కాయత త్రివేణి, పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఒమ్మి రామరాజు, వేటూరి శ్రీనివాస్, స్వర్ణ, మోహన్, శ్రీనివాస్ సాహు, రఘునాథ్ పండా, భుజంగరావు, నర్సింగరావు, బాలు, గణేష్, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

ఆరిలోవ 12వ వార్డ్‌లో నామాల ఇంద్ర పవన్ అనే వ్యక్తి న్యూరో మస్కులర్ డిస్ట్రోఫీ వ్యాధి వలన మంచానికి పరిమితం అవడం వలన రూ. 15వేల రూపాయల పెన్షన్ అందజేసిన టీడీపీ ప్రెసిడెంట్. గాడి సత్యం, మరియు టిడిపి కార్యకర్త విజయ, జనసేన 12వ వార్డు ప్రెసిడెంట్ దేవకివాడి దిలీప్ ఆధ్వర్యంలో పెన్షన్ ఇవ్వడం జరిగింది.



# రీజర్వ ఫారెస్టులో హైడ్రోపవర్ ప్లాంట్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** దేవరాపల్లి, సరియా జలపాతం ప్రాంతంలోని రీజర్వ ఫారెస్టులో హైడ్రోపవర్ ప్రాజెక్టు కోసం అదాని కంపినికి చేందిన కోలకొత్తాకు చేందిన కొంతమంది రహస్య సర్వేను వెంటనే నిలుపుదల చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి వెంకన్న మండల కార్యదర్శి బిటి డిమాండ్ చేసారు, సోమవారం వారు సరియా ప్రాంతంలోని హైడ్రోపవర్ ప్లాంట్ నిర్మాణం కోసం రహస్యంగా సర్వే చేస్తున్న ప్రాంతాన్ని పరిశీలించిన అనంతరం సరియా గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేసి నిరసన తెలిపారు అనంతరం వారు మాట్లా డారు ఈప్రాంతంలో హైడ్రోపవర్ ప్లాంట్ నిర్మాణం జరిగితే దేవరాపల్లి మండలంలో ని వాలాబు ప్రాంతంలోని సగం గ్రామాలకు అనంతగిరి మండ లం లోని కోన్ని గ్రామాలు తో పాటు చీడికాడ మండలం కోనాం ప్రాజెక్టుకు గల ఆయకట్టు దార్లుకు తీవ్రమైన ప్రమాదం ఎర్పడుందని వారు తెలిపారు, ఈప్రారంతంలోని గిరిజనులను మోసం చేసి పారెస్టు అధికారులు కళ్ళుగప్పి రహస్యంగా సర్వేలు నిర్వహిస్తూన్నారని తెలిపారు, ఇటువంటి వ్యక్తులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరారు గతంలో కూడా చింతలపూడి పంచాయతీ లో పవర్ ప్లాంట్ కోసం పనులు ప్రారంభించగా గిరిజనులు ముక్త కంఠంతో వ్యతిరేకించడం జరిగిందన్నారు.

ఇక్కడకూడా గిరిజనులు అడ్డుకోవడానికి సిద్ధంగా ఉన్నారని సర్వేలు వెంటనే నిలుపుదల చేయక పోతే ప్రత్యక్ష ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు కోనాం ప్రాజెక్టుకు పైనుండి అత్యంత కీలకమైన బోడ్డేరు జీవనదని తెలిపారు ఈనదిపై పవర్ ప్రాజెక్టు నిర్మాణం జరిగితే వేలాది ఎకారాలకు చేందిన కోనాం ఆయకట్టు రైతులు భూములు బీడీ భూములుగా మారడంతో పాటు ప్రశాంతగా ఉన్న ఈప్రాంతంలో గిరిజన గ్రామాలు ఖాలి చేయవలసి వస్తుందని తెలిపారు, ఈజీవ నదిపై అదాని కంపెనీ కన్ను పడిందన్నారు,రీజర్వ పారెస్టులో సర్వే చేయాడానికి ఎవరు అనుమతి ఇచ్చారని ప్రశ్నించారు రహస్యంగా సర్వే నిర్వహిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఈప్రాంతలో ని హైడ్రోపవర్ ప్లాంట్ కు ఎటువంటి అనుమతులు ఇవ్వరాదని వారు డిమాండ్ చేసారు, ఈకార్యక్రమంలో స్తానిక గిరిజనులు జర్రా రామారాజు జర్రా రాజుబాబు జర్రా అప్పలరాజు శిరగం లక్షమణ రావు రంగి సింగిదేముడు తదితరులు పాల్గొన్నారు.

# ఛార్టర్ అకౌంటెంట్ దినోత్సం సందర్భంగా అకౌంట్‌ంట్స్ కి సన్మానం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** NATIONAL DOCTORS DAY మరియు CHARTRED ACCOUNTENT DAY సందర్భంగా శ్రీ సత్యసాయి విద్యావిహార్ రామకృష్ణ పురము నందు స్థానిక ప్రముఖ వైద్యులు Dr కూన మోహన్ బాబు, ENT ప్రముఖ వైద్యులు Dr అమర్నాధ్ మరియు చార్టెడ్ అకౌంటెంట్ లైన మల్లా రవితేజ, తూముల సాయి తేజ మరియు ప్రసన్న కుమార్‌కి ఘనంగా సన్మానించడము జరిగింది..

ఈ సందర్భంగా Dr కూన మోహన్ బాబు మాటలాడుతూ.. ఇటువంటి స్కూల్ మన ప్రాంతములో ఉండడము మన ప్రాంత వాసుల అదృష్టం..

Dr అమర్నాధ్ మాటలాడుతూ క్రమశిక్షణకు మారు పేరు శ్రీ సత్యసాయి విద్యావిహార్ అనియు.

మల్లా రవితేజ మాటలాడుతూ అన్ని రంగాల్లో ఇక్కడ విద్యార్థులు ముందుకు వెళ్తున్నట్లు చెబుతూ..

తూముల సాయితేజ మాటలాడుతు స్కూల్ విద్యార్థులుకు కావలిసిన ఆట వస్తువులు సమకూర్చాతాను అని.. ప్రసన్న కుమారు మాటలాడుతూ ఏ ఆఫీసు లో నైనా లంచము తీసుకోని ఉద్యోగి వున్నారు అంటే అతను ఎక్కువ శాతం సత్యసాయి విద్యార్థి అయువుంటారని పేర్కొనడం జరిగింది.

# ఘనంగా పెన్షన్ల పండగ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్ర రాష్ట్రం అంత కూడా పెన్షన్స్ పండగ వాతావరణంగా ఉన్నదీ.

విశాఖ దక్షిణ నియోజకవర్గం 35 వ వార్డు పరిధిలో సోమవారం సుమారు 1950 మంది లబ్ధిదారులకు టీడీపీ దక్షిణ నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ సీత0రాజు సుధాకర్ , కూటమి దక్షిణ నియోజక వర్గ ఎమ్మెల్యే శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్ , 35 వ వార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు, 35 వ వార్డ్ ప్రెసిడెంట్ బుచ్చా రాము ముఖ్య అతిథులుగా పాల్గొని వారి చేతుల మీదుగా ప్రతి ఒక్క లబ్ధిదారులకి కూడా గడపగడపకి వెళ్లి సూర్యోదయం అవ్వకమునుపే వర్షాన్ని కూడా లెక్కచేయకుండా ప్రతి ఒక్క లబ్ధిదారి కల్ల లో ఆనందం చూడడం కోసం ప్రతి ఒక్క లబ్ధిదారులు ఐన వారి ఇంటికి వెళ్లి మరీ ఇవ్వడం జరిగినది కూటమి ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన మాట ప్రకారంగా పెంచిన పెన్షన్ 4000 రూపాయలు గడిచిన మూడు నెలలు ఎరియర్స్ 3000 రూపాయలు కలిపి మొత్తం 7000 రూపాయలు వృద్ధులకు వితంతులకు ఒంటరి మహిళలకు అలాగే, వికలాంగులకు గత ప్రభుత్వాలు 3000 అయితే ఈ ప్రభుత్వాలు 6000 గత ప్రభుత్వంలో ఐదు వేల రూపాయలు ఉన్న హెల్త్ పెన్షన్ ఈ ప్రభుత్వంలో పదివేల రూపా యలు ప్రతి పేద బడుగు బలహీన వర్గాల కళ్ళల్లో ఆనందం చూడడం కోసం గౌరవ ఆంధ్ర రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు ఆరు గ్యారెంటీలో ఒకటైన ఈ పెన్షన్ గ్యారంటీ పథకాన్ని అధికారం వచ్చి సుమారు 30 రోజులు కూడా గడవకముందే సంక్షేమాన్ని సంక్షేమ ప్రభుత్వాన్ని సంక్షేమ పరిపాలన్ని ప్రజలకు చవిచూపించి ఉన్నత శిఖరాల్లో సంక్షేమాన్ని కూర్చోబెట్టిన సంక్షేమ నాయకులు నారా చంద్ర బాబునాయుడు 10 కాలాలపాటు చల్లగా ఆంధ్ర రాష్ట్ర ప్రజల ఆశీస్సులతో ఇలాంటి సుపరిపాలన తో రాబోయే 30 సంవత్సరాలుగా సీఎం గా ఉండాలని ఆంధ్ర రాష్ట్ర ప్రజలందరూ కూడా ధీవించడం జరిగినది వాళ్ళ కళ్ళల్లో ఆనందం కూడా వేళ్ళు విరిసినది ఈ కార్యక్రమంలో 35 వ వార్డు లో కూటమి నాయకులు కార్యకర్తలు క్లస్టర్ ఇంచార్జిలు పాల్గొనడం జరిగినది.

# మృతదేహాల తరలింపుకు అంబులెన్స్ ఏర్పాటు చేయండి

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం మన్యం జిల్లా ఆసుపత్రిలో మృతి చెందిన వారి మృతదేహాలను స్వస్థలాలకు తరలించేందుకు అంబులెన్స్ ఏర్పాటు చేయాలని జాతీయ మానవ హక్కుల కమిటీ, ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు వంగల దాలి నాయుడు కోరారు. సోమవారం పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆయన పార్వతిపురం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సి. విష్ణు చరణ్ ను కలిసి జిల్లా ఆసుపత్రిలో మృతదేహాలు తరలింపుకు అంబులెన్స్ ల ఆవశ్యకతపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి జిల్లాలో ఉన్న 15 మండలాలకు చెందిన గిరిజనులతో పాటు సమీప ఒడిశా కి చెందిన మరి కొన్ని గ్రామాల నుండి అధికంగా వైద్య సేవలు కోసం వస్తున్నారన్నారు. వారిలో మృతి చెందిన వారి మృతదేహాలను వారి వారి స్వగ్రామాలకు తరలించేందుకు గిరిజనుల వద్ద డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కొన్ని సమయాల్లో ఆటోల్లో, తీసుకువెళ్లడం, మోటార్ సైకిల్ పై తీసుకువెళ్లడం, జీపుల్లో తీసుకెళ్లడం ఇటువంటి సందర్భాలు ఏర్పడుతున్నాయన్నారు. ప్రైవేటు అంబులెన్సుకు డబ్బులు చెల్లించలేక మృతదేహాలను



తీసుకువెళ్లలేక పలువురు ఇక్కడే దహన సంస్కరణ చేసే సందర్భాలు కూడా లేకపోలేదన్నారు. తక్షణమే దీనిపై తగు చర్యలు చేపట్టాలన్నారు. గిరిజనుల, ఇతర కులాల పేద ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని జిల్లా ఆస్పత్రిలో మృతి చెందిన వారి మృతదేహాలు వారి వారి స్వస్థలానికి తీసుకువెళ్లాలంటే జిల్లా ఆస్పత్రిలో ఓ అంబులెన్స్ ను ఏర్పాటు చేయాలని కోరారు. రానున్న రోగాల సీజన్లో అంబులెన్స్ అత్యవసరమని, తక్షణమే ఏర్పాటు చేయాలన్నారు. అలాగే అధిక సంఖ్యలో నిరుపేదలైన గిరిజనులే జిల్లా ఆసుపత్రికి రావడం జరుగుతుందన్నారు. తక్షణమే దీనిపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. అలాగే జిల్లా ఆస్పత్రిలో గిరిజనుల సహాయార్థం ప్రత్యేక మానిటరింగ్ సెల్ ను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సందర్భంగా వినతిపత్రాన్ని అందజేశారు. దీనికి స్పందించిన పిఓ తక్షణమే చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

# ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్

**పాడేరు, (విశాఖ సమాచారమ్):** జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ ఎన్టీ ఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసారు. స్థానిక సంద్రుపుట్టు కాలనీలో సోమవారం చేపట్టిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేసారు. పోతల కొండమ్మ అనే వృద్ధురాలుకు రూ.7 వేలు స్వాముల మణి కంత అనే దివ్యాంగునికి రూ. 6 వేలు పింఛను నగదు పంపిణీ చేసారు. పింఛను ఎంత వచ్చిందని లబ్ధిదారులను ప్రశించారు. రేషన్ అందుతోందా ఎన్ని కిలోలు బియ్యం ఇస్తున్నారని అడిగి తెలుసు కున్నారు. ఆరోగ్యం ఎలా ఉంది, పిల్లలు ఎక్కడ ఉంటారని వృద్ధురాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డి. ఆర్. డి. ఏ, పి.డి. వి.మురళి, ఎం.పి.డి. ఓ, సాయి నవీన్, ఇ ఓ పి ఆర్ డి రమేష్, సచివాయలం సిబ్బంది, వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యలు వెంటనే పరిస్కారం చేయాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం మన్యం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో"'ప్రజా సమస్యల పరిష్కార వేదిక పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం కార్యక్రమం నిర్వహించిన పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఐపీఎస్ సోమవారం జరిగిన '''ప్రజా సమస్యల పరిష్కార వేదిక'' కార్యక్రమానికి జిల్లాలోని పలు ప్రాంతాల నుండి పోలీస్ కార్యాలయానికి వచ్చిన ప్రజలు నుంచి జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఐపీఎస్ ఫిర్యాదులు స్వీకరించి, వారితో ముఖా ముఖి మాట్లాడి, ఫిర్యాదు దారుల సమ స్యలను తెలుసుకొని పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఫిర్యాదు దారుల అర్జీలు,వారి వివరాలు సంబంధిత పోలీసు అధి కారులకు తక్షణమే తెలియ పరిచి చట్ట ప్రకారం చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని అదేశిం చారు. ఈ కార్యక్రమంలో మొత్తం 11 ఫిర్యాదులు అందాయి.ప్రతి సోమ వారం జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ప్రజలు వారి సమస్యలు స్వేచ్ఛగా విన్నవించుకోవచ్చునని, వాటిపై చట్టపరిధిలోవిచారణ జరిపి నిర్ణీత గడువు లోపు పరిష్కరిస్తామని జిల్లా ఎస్పీ తెలిపినారు. ఈస్పందన కార్యక్రమంలో ఎస్పీతో పాటుగా,డి.సి.ఆర్.బి, ఎస్ ఐ. గోవింద రావు , సిబ్బంది పాల్గొన్నారు.


## నిర్యాణము



స్వస్తిశ్రీ చాంద్రమానేన శ్రీ క్రోధినామ సంవత్సరం జేష్ఠమాసం బహుళ పంచమి తిథి తేది. 26-06-2024 బుధవారం రోజున మా తండ్రిగారైన

**కీ॥శే॥ పాలకోడేటి సాయిలక్ష్మిపతి గారు**

స్వర్గస్తులైనారని తెలియజేయుటకు చింతిస్తున్నాము

**ఉత్తరక్రియలు**

తేది : 05-07-2024- శుక్రవారం దశాహము ధర్మోదకాలు, తిలోదకాలు (నిజాంపేట హిందూ శ్మశాన వాటిక నందు)

తేది : 06-07-2024- శనివారం షోడశము

తేది : 07-07-2024- ఆదివారం సపిండీకరణం, మాసికము వైకుంఠ సమారాధన

పై కార్యక్రమములు మా స్వగృహము నందు జరుపబడును కావున తెలియపరచడమైనది.

కీ॥శే॥ పాలకోడేటి సాయిలక్ష్మిపతి గారు

వైకుంఠ సమారాధన
ఆదివారం
07-07-2024
From 12.30 P.M.
onwards

Flat 302
Infinite heights, Beta Block,
Prashanti Hills, Road No.1 A,
Nizampet, Hyderabad

ఇట్లు
కుమారుడు: పాలకోడేటి కృష్ణతేజ
సెల్: 9052125262, 897801956


VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839, 9160190123
Hyderabad (Sai Ganesh) : Cell : 9030841841, Kakinada (K.B. Ramarao): Cell: 9949413661, Parawada (satyanarayana): Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Bheemili (D.V.Chalapathi Rao) : Cell: 9849603258, Office (Raghunath) : 7013785256. Arilova (D.Venkatesh) : 73825 85777. Maddilapalem (G.Raamakrishna) : 99084 24231, Yelamanchili (P.S.N. Murthy) : 83095 38789 Anakapalli (M.Krishna Rao) : 63023 75539
Paderu (P.Ravi Kumar) : 94908 12271 Parvathipuram (S.S.Naidu) : 94900 27519 Chintapalli (Srinivas) : 94923 40861 Chodavaram (BVR Murthy) : 81431 22188

గమనిక : ఇక్కడ ఇవ్వబడిన పేర్లు కలిగిన వారిని మాత్రమే విశాఖ సమాచారమ్ దినపత్రికకు విలేఖరులుగా గుర్తించవలెను. ఇక్కడ పేరు లేకుండా ఎవరైనా విశాఖ సమాచారమ్ ప్రతినిధిగా చెబితే నమ్మవద్దు.